ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74983
Office — 72241

ఉదయం** Regd. A-3[illegible]

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి చందాలు

	నెలకు రూ.	కొత్త రూ.	పాతకు రూ.
సంవత్సరానికి	30.60	30.00	36.00
అర సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి

ఎడిటర్ · గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంకెవరకు కాలం అంకెకు 4.00
కంట్రాక్టు 100 అంకె 12 వెలలకు " 3.00
కంపెనీ డిస్ప్లే కోర్టు నోటీసులు " 6.00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు " 4.00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్
ఆంధ్రభూమి
సికింద్రాబాద్ (ఆం ప్ర)
వివరాలకు

STATE CENTRAL LIBRARY HYDERABAD A.P.
111 183

సంపుటి 5. సంచిక 256 ★ సికిందరాబాద్ 19-6-1965 శనివారం ★ 4 పేజీలు 7 పైసలు

శ్రీనగర్-లె రోడ్డుపై పాకిస్తాన్ దాడుల నివారణకు చర్యలు

ఇండియా సూచనపై మిలిటరీ పరిశీలకులను నియమించడానికి సమితి అంగీకారం

కర్గిల్‌లో గత నెల వశమైన స్థావరాల నుండి క్రమంగా సైన్య దళాల ఉపసంహరణ

న్యూఢిల్లీ, జూన్ 18 (పి టి ఐ)

కర్గిల్ ప్రాంతంలో యుద్ధ విరమణ శ్రేణికి ఆవలివైపున కల స్థావరాలనుండి తన సేనలను ఉపసంహరించుకొనే కార్యక్రమాన్ని ఆరంభించడానికి ఇండియా అంగీకరించినదనీ అయితే ఆ ప్రాంతంలో ఐక్యరాజ్యసమితి సైనిక పరిశీలకులను నియమించాలనీ, ఇకమీదట పాకిస్తాన్ బుద్ధిగా ఉండగలదనే హామీ ఇవ్వాలనీ అధికార ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ తెలిపారు.

ఈ స్థావరాలను గత నెల మధ్య నుండి ఆక్రమించినట్టు కూడా అధికార ప్రతినిధి తెలిపారు.

ఆ స్థావరాలు ఇండియా వశపరచుకోవడం యుద్ధ విరమణ శ్రేణి ఉల్లంఘనగా సమితి పరిశీలకబృందం భావించడం ఫిర్యాదు చేసిన సందర్భంలో ఇండియా పైవిధంగా ఎవరి చివరి.

ఎత్తైన ప్రాంతాలకు ఈ స్థావరాల నుండి ఆ రోడ్డుపై ఏమి పరపరా అవుతున్నదీ చూసి ఆ సమాచారాన్ని పైకు పాకిస్తాన్ అందజేయగలదన్న మాట వాస్తవమేనాని ఒక విలేకరి ప్రశ్నకు ఆ ప్రతినిధి సమాధానమిచ్చారు.

యుద్ధవిరమణ శ్రేణి పాకిస్తాన్ అతిక్రమించి విస్తరించి ఇండియా ఆందోళన చేసినదనీ ఆయన వివరించారు.

యుద్ధవిరమణ శ్రేణి ప్రాంతంలో సంఘటనలు జరగకుండా నిరోధించడానికి ఇరు దేశాలమధ్య సమావేశాన్ని ఏర్పాటు యాలని సమితి ప్రధాన కార్యదర్శికి సూచించినట్టు కూడా ఆయన తెలిపారు.

కర్గిల్ ప్రాంతంలో భారత్ సేనలు వంశలో ఉన్న రెండుస్థావరాలపై పరిశీలకులను నియమించడానికి ఇక్కడ ఐక్యరాజ్యజనసమితిముఖ్యగాడన్నదని ప్రధాన కార్యదర్శి ఇండియాకు తెలియజేశారు.

శాస్త్రిచైనాప్రధానిని కలుసుకోవాలని అభిలషించడం లేదు'

న్యూఢిల్లీ జూన్ 18 (పి టి ఐ)

రంగూన్‌లో చైనా ప్రధాని చౌ ఎన్ లైని కలుసుకొనగలనని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఎవరికీ మాటఇవ్వలేదని అధికార ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ తెలియజేశారు.

ప్రధాని శాస్త్రి ఇటీవల చైనా పెట్టబడ్డప్పుడు ప్రెసిడెంట్ జాన్ కెన్నెడీ మాటల సందర్భంలో పైవిధంగా సమావేశం జరగాలనే సూచన చేసి ఉండవచ్చునని అధికార ప్రతినిధి అన్నారు. ప్రెసిడెంట్ జాన్ పైవిధమైన సూచన చేసి ఉంటే అందులో ఆశ్చర్యపడవలసిన దేమీ లేదన్నారు. ఇండియా చైనా దేశాలు రెండింటి శ్రేయస్సు సమాధానం చేసే మిత్రదేశాలు అన్నప్పుడు ఇలాంటి సూచనలు చేస్తునే ఉన్నాయని ఆయన వివరించారు.

చైనా మొండితనం ఖరీదు అంతర్జాతీయంగా ప్రజాభిప్రాయాన్ని ఎత్తిచూపడం ద్వారా చేస్తున్నప్రయత్నాలు ఫలించవచ్చునని ఆయన అన్నారు.

చైనా ప్రధాని నుండి ఆహ్వానం వెస్తుందేమోనని అభిలాష ప్రధాని శాస్త్రికలదని కొన్ని పత్రికలు చేసిన ప్రచారాన్ని అధికార ప్రతినిధి ఖండించారు. చైనా ప్రధానిని కలుసుకోవాలన్న అభిలాష శ్రీ శాస్త్రికి లేదనే కూడా ఆయన అన్నారు.

బస్సుప్రమాదంలో నలుగురు మృతి 30మందికి గాయాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18

నిన్న కర్నూల్ నుండి అనంతపురానికి వెళ్లుతున్న ఒక ఎక్స్‌ప్రెస్ బస్సు గుర్తి సమీపాన ప్రమాదానికి గురికాగా బస్సులోని ప్రయాణీకులలో నలుగురు మృతి చెందారు 30 మంది గాయపడ్డట్టు నేడిక్కడ అధికారవార్త కలిగింది.

ఈ బస్సు డ్రైవరు కునుకు తీస్తూ ప్రమత్తతతో వున్న సమయాన ప్రమాదం సంభవించిందట తెలుస్తున్నది పోలీసులు కేసు రిజిస్టర్ చేసి సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నారు.

కచ్ యుద్ధ విరమణపై విభేదాలు పూర్తిగా తొలగలేదని వివరణ

న్యూఢిల్లీ, జూన్ 18 (పిటిఐ)

కచ్ ప్రాంతంలో పోరాట విరమణ యథాపూర్వ స్థితి పునరుద్ధరణపై భారత- పాకిస్తాన్‌ల వైఖరులలోకల వ్యత్యాసాలు చెప్పుకోతగినంతగా తగ్గాయనీ అయితేపూర్తిగా తొలగిపోలేదనీ అధికార ప్రతినిధి నేడు ఇక్కడ అన్నారు.

భారత, పాకిస్తాన్ మధ్య వచ్చేవారానికి అంగీకారం కుదరగలదని లండన్ నుండివచ్చిన వార్తను ధ్రువీకరిస్తారా అని ప్రశ్నించగా, తాను అంత నిర్దిష్టంగా "లేదు' చెప్పలేనని ఆయన సమాధానమిచ్చారు.

మంత్రివర్గ ఉపసంఘం చర్చ

కచ్ కర్గిల్‌కు సంబంధించిన విషయాలపై కేంద్రమంత్రివర్గ అత్యవసర సంఘం నేడు చర్చ జరిపింది. నేడు జరిగిన ఈ సమావేశానికి హోమ్ మంత్రి శ్రీ జి. ఎల్. నందా అధ్యక్షత వహించారు.

కచ్ ప్రాంతంలో పోరాట విరమణ గురించి బ్రిటన్ చేసిన వాగ్దాన స్పష్టీకరణలకు ఇండియా సమాధానంసిద్ధమైనదనీ, త్వరలో పంపడం జరుగుతుంది.

పోరాట విరమణ ఒప్పందం కుదుర్చుకునే విషయంలో చాలావరకూ అభివృద్ధి సాధించడం జరిగినదనీ ఈ విషయంలో మూడు దేశాల (ఇండియా పాకిస్తాన్, బ్రిటన్) మధ్య జరుగుతున్న చర్చలు తుదిదశకు చేరాయని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

పాకిస్తాన్ ఈలోగా ఆటంకం కల్పించే పక్షంలో వచ్చేవారం ఏదోవిధంగా ఒప్పందం కుదిరేట్టు బ్రిటన్ ప్రకటించే అవకాశం పూర్తిగా ఉన్నదని భావిస్తున్నారు.

ఇరుదేశాల మధ్య పోరాట విరమణ ఒప్పందం కుదిరిన మీదట ఇరు దేశాలు తమ సేనలను ఉపసంహరించుకోవలసి ఉంటుందని అతరువాత భారత, పాకిస్తాన్‌లమధ్య ముఖాముఖి చర్చలు జరగవలసి ఉంటుందని తెలుస్తున్నది.

ఢిల్లీకి సోవియట్ ఉప విదేశాంగ మంత్రి ఫిర్యుబిన్ రాక

న్యూఢిల్లీ, జూన్ 18 (పిటిఐ)

సోవియట్ ఉపవిదేశాంగ మంత్రి శ్రీ ఫిర్యుబిన్ మూడు రోజుల పర్యటన కార్యక్రమంపై నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

నేటి ఉదయం ఆయన విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్‌ను విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సి ఎస్ ఝా ను కలుసుకుని చర్చలు జరిపారు. ఇండియా రష్యా దేశాలకు సంబంధించిన వివిధ విషయాలపై సంభాషణలు జరిగినట్టు తెలుస్తున్నది.

శ్రీ ఫిర్యుబిన్ స్వదేశానికి వైదొలగి వెళ్ళే ముందు హోమ్ మంత్రి శ్రీ నందాను కూడా కలుసుకుని మాట్లాడతారు.

బీహార్ పి. సి. సి. కి కామరాజ్ ఆదేశం

న్యూఢిల్లీ జూన్ 18 (యుఎన్ఐ)

బీహార్ నుండి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి శీలభద్ర యాజికి వ్యతిరేకంగా ఓటుచేసిన 19 మంది కాంగ్రెస్ ఎమ్ ఎల్ ఏ ల ప్రవర్తన తీవ్రమైన విషయమని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ భావిస్తున్నారు. ఎమ్ ఎల్ ఏల ప్రవర్తన గురించి ఒక నివేదికను పంపవలసిందిగా బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని శ్రీ కామరాజ్ ఆదేశించారు.

కాంగ్రెసేతర ఎమ్ ఎల్ ఏల ప్రవర్తన గురించి శ్రీ యాజి బి ఎస్ సి కి కాంగ్రెస్ అధ్యక్షునికికూడా ఫిర్యాదుచేసి తగుచర్య తీసుకోవాలని కోరారు.

శ్రీ యాజీతోపోటీ చేసిన శ్రీ ఆర్ ఎ జైన్ ఎన్నికలో నెగ్గారు.

ఆలపాటి భౌతిక కాయానికి అధికార లాంఛనాలతో యెడ్లపల్లిలో అంత్యక్రియలు

తవాలి, జూన్ 18

మొన్న సాయంత్రం గుండెపోటువల్ల మరణించిన రాష్ట్ర ము ఎనర్జీ పరిపాలన మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య భౌతిక కాయానికి నేటి ఉదయం 11 గంటలకు ఆయన స్వగ్రామమైన యెడ్లపల్లిలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగినవి.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇతర మంత్రులు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎర్రారెడ్డి పభృతులు అంత్యక్రియలకు హాజరయినారు.

ఆలపాటి వెంకటరామయ్య తన తండ్రి అయిన శ్రీ ఆలపాటి చంద్రయ్య ఆయన చితి నిప్పుపెట్టి అంత్యక్రియలు జరిపారు.

వెంకటరామయ్య కు చెందిన నారింజ తోటలో నే ఈ దహన సంస్కారం జరిగింది. ఆయన కుమారుని భౌతికకాయానికి కూడా కొంతకాలం క్రితం ఇక్కడే దహన సంస్కారాలు చేసారు.

పరపర గ్రామాల నుండి జన సమూహంతో ఈ తోట కిటకిటలాడిపోయింది.

చితికి నిప్పుపెట్టే ముందు ఆయన గౌరవార్థం సాయుధ కాన్‌స్టేబిల్ దళం మూడుసార్లు తుపాకులు కాల్చింది. పోలీస్ బ్యాండుదళం వారు అంతిమ గీతం ఆలాపించారు.

వెంకట్రామయ్య భౌతిక కాయాన్ని అంత్యక్రియలకై ఊరేగింపుగా తీసుకువెళ్లిన దృశ్యం

మంత్రి ఇతర మంత్రులు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ నీద్దారెడ్డి జోహార్లు సమర్పించారు.

నేటి తెల్లవారుఝామునకంగలంటలకు వెంకటరామయ్య భౌతికకాయాన్ని తెనాలికొనివచ్చారు. చాలా కాలం ఆయన అధ్యక్షుడుగా ఉన్న జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద ప్రత్యేకంగా ఒక వేదిక ను ఏర్పాటుచేసి దానిపై ఆయన భౌతికకాయాన్ని ఉంచారు. స్త్రీలు పిల్లలతో సహా ఎంతో మంది అక్కడికివచ్చి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించివెళ్ళారు. మూడు గంటల వేళ గుంపులుగుంపులుగా జనం వస్తునే ఉన్నారు.

త్రివర్ణ పతాకం పుష్పాలంకృతమైన పోలీస్ శకటంపై ఆయన భౌతిక కాయాన్ని పెద్ద ఊరేగింపుతో యెడ్లపల్లి కితీసుకవెళ్ళారు. ఇరువైపులా పులాలు పోలీసులు ఆ శకటం వెంటనడుస్తుండగా అవనతం కాని చలిడిన ఆయుధాలతో కాన్‌స్టేబిల్ దళం ముందు నడచింది. పోలీస్ బ్యాండుదళం విషాద సంగీతం ఆలాపించింది. తెనాలి నుండి యెడ్లపల్లి వరకూ కల ఐదుమైళ్ళ రోడ్డుకు ఇరువైపులా వేలాదిసంఖ్యలో జనం బారులు తీర్చినిల్చునిమ వాయకునికి శ్రద్ధాంజలి ఘటించారు. పలుతావులలో ఆయన భౌతికకాయంపై పూలమాలలు వేసారు. యెడ్లపల్లికి ఈ ఊరేగింపు నిదానంగా సాగివెళుతుండగా ప్రజలు నిబ్బరించుకోలేక కంటతడిపెట్టారు.

అతిశక్తివంతమైన అమెరికన్ 'టైటాన్' రాకెట్ ప్రయోగం

వేపకెన్నెడీ, జూన్ 18 (రాయిటర్)

అమెరికా నేడు అత్యంత శక్తివంతమైన టైటాన్ 3-సి అనే రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది.

రాకెట్ బరువు 710 టన్నులు. ఇంత శక్తివంతమైన రాకెట్‌ను అమెరికా ఇదివరకెన్నడూ ప్రయోగించలేదు. రాకెట్ 12 నిమిషాలలో 115 మైళ్ళ ఎతుకు వెళ్లింది. డమ్మి ఉపగ్రహాన ఒక దానికి రాకెట్ కక్షలో ప్రవేశ పెట్టింది. ఉపగ్రహం బరువు 21,000 పౌండ్లు. అమెరికా ఆదివరకెన్నడూ ఇంతబరువును కక్షలోకి పంపలేదు.

శాంతిబృందంపై కామన్‌వెల్త్ ప్రధానులమధ్య తీవ్రవిభేదాలు

వియత్నామ్‌పై లండన్ సభ నిర్ణయాన్ని కమ్యూనిస్టుదేశాలు వ్యతిరేకించే సూచన

లండన్, జూన్ 18 (రాయిటర్)

వియత్నామ్‌లో శాంతి స్థాపనకు కృషిచేసే నిమిత్తం ఐదు గురు సభ్యులతో శిఖరాగ్రస్థాయిలో ఏర్పాటు చేయతలచిన బృందం విషయంపై కామన్వెల్త్ ప్రధానుల సభలో బేధాభిప్రాయాలు నేడు తీవ్రమయాయి.

ఏయే రాజ్యాలకు ఈ బృందంలో ప్రాతిధ్యం కల్పించాలనేవిషయంపైనే కాక అసలు ఎంతమందితో దానిని ఏర్పాటుచేయాలనే విషయంపై కూడా అభిప్రాయాభేదాలు ఏర్పడ్డాయి.

ఇప్పుడు సూచించిన రూపంలో ఈ బృందాన్ని ఏర్పాటుచేయడాన్ని కామన్వెల్త్‌కు వ్యతిరేకిస్తున్నట్టు రెండుతూర్పు ఆఫ్రికా రాజ్యాలు టాన్‌జానియా కెన్యాలు బహిరంగంగా ప్రకటించాయి. ఆసియా దేశాల నాయకులు కొంత మంది అంతరంగికంగా తమ అనుమానాలు వ్యక్తం చేసారు. అసలు ఈ బృందంలో చైనా ప్రతినిధులనే ప్రశ్నించే పరిస్థితి ఏర్పడినది.

ఈ బృందంలో చేర్చ తలచిన ఐదు గురు సభ్యులలో ఒకరు తప్పుకున్నారు. పని వత్తిడి ఎక్కువగా ఉన్న కారణంగా కామన్ ఈ బృందం సభ్యుడుగా ఉండజాలనని సింహళ ప్రధాని డిడ్లేసేనానాయకే ప్రకటించారు.

కామన్‌వెల్త్‌లోని మరి మూడు ఆసియాదేశాల నాయకులలో ఎవరికీ ఈ బృందంలో చేరే అవకాశాలులేవు.

ఈ బృందానికి విల్సన్ నాయకత్వం వహించడ ఎట్ల కెన్యా కాక మరొక ఆసియాదేశంకూడా వ్యతిరేకత ప్రకటించింది. పశ్చాత్తుడుగా ఈ బృందం నాయకుడు విల్సన్‌ను ఎన్నుకున్నారని అధికార ప్రతినిధి అన్నారు.

ఈ బృంద కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం ప్రత్యేకంగా ఒక

(మిగతా 8వ పేజీలో)

టాన్‌జానియావ్యతిరేకత

లండన్ జూన్ 18 (రాయిటర్)

ఎ టి ఐ

వియత్నామ్‌లో శాంతి పాధకుగాను ఐదుగురు సభ్యులతో ఒక బృందం ఏర్పాటు చేయాలని కామన్వెల్త్ ప్రధానుల సభ నిన్న గైకొన్న నిర్ణయాన్ని టాన్‌జానియా తీవ్రంగా వ్యతిరేకించింది.

ప్రధాని విల్సన్ నాయకత్వాన శాంతి బృందం కృషి చేస్తుందనడం కేవలం ప్రచారపు పెత్తుగదేగాని దానివల్ల ప్రయోజనం శూన్యమని టాన్‌జానియా అధ్యక్షుడు న్యెరేరే ఆయనవెంట వచ్చిన ప్రతినిధివరం భావిస్తున్నారు. బ్రిటన్ ప్రయత్నం నిష్ఫలంకావడం తథ్యమని వారు జోస్యం చెప్పారు.

అమెరికా ప్రభుత్వానికి తోడ్పడటానికి లోగడ హామీఇచ్చిన బ్రిటన్ ఈనాడు శాంతి ప్రయత్నం చేయడానికి పూనుకుంటే చైనీయులు ఎలా ఒప్పుకుంటారని టాన్‌జానియా ప్రతినిధివర్గ సభ్యుడొకరు ప్రశ్నించారు.

కామన్వెల్త్ ప్రధాన శాంతిబృందాన్ని పంపించాలనే ప్రతిపాదనను టాన్‌జానియా తీవ్రంగా ప్రతిఘటిస్తున్నదని ఆయన అన్నారు. వియత్నామ్ సమస్యను చర్చించడానికి సమావేశంలో తగినంత వ్యవధి లభించలేదని, సభ గైకొన్న నిర్ణయం అన్ని దేశాల అభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తుందనడం సబబుకాదని ఆయన వివరించారు.

ఒకవంక బ్రిటిష్ పార్లమెంట్‌లో నిపిధ పక్షాల సభ్యుల పార్శ్వధ్వానాల మధ్య ప్రధాని విల్సన్ సమావేశ నిర్ణయాన్ని గురించి ప్రకటిస్తుండగా మరొకవంక ఇలా టాన్‌జానియా ప్రతిఘటన బైటపడినది.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశం ఇట్టి ప్రయత్నానికి పూను కోవడం చరిత్రలో ఇదేమొదటి పారి బహుశా జూలైనెలలో నే ప్రధాని విల్సన్ నాయకత్వాన నాయకుల బృందం పెకింగ్ మాస్కో హనోయ్ సైగాన్ వాషింగ్టన్ నగరాలు సందర్శించవచ్చు.

సభా నిర్ణయాన్ని టాన్‌జానియా ప్రతిఘటించడాన్నిబట్టి శాంతి బృందం రాకకు కమ్యూనిస్టుదేశాలు అంగీకరించక పోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. సంప్రతింపులకు నిరాకరించిన కమ్యూనిస్టుదేశాల పూర్వవిధానం మారకపోవచ్చు. పరిశీలకులు అంటున్నారు.

ప్రధాని విల్సన్ కూడా పార్లమెంటులో ఈవిషయం నిర్ణయించేటప్పుడు కమ్యూనిస్టుదేశాలు వ్యతిరేకించే అవకాశాన్ని గురించి ప్రస్తావించారు. ఒకవేళ కమ్యూనిస్టుదేశాలు వ్యతిరేకించినప్పటికీ ప్రయత్నించడం కూడనియమనిఆయన అన్నారు.

వియత్నామ్‌లో పశువుల మాదిరి పోరాడుకొనడాన్ని ఆతమొదించుటం దుకు అన్నివిధాలా కృషిచేయవలసిన బాధ్యత మనపై ఉన్నది అని ఆయన ప్రకటించారు.

శాంతిబృందం సభ్యులలో ఇండియా కూడా ఉండాలని సభలో ఒక సూచన వచ్చింది. ఐతే అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు ఇండియా అధ్యక్షత వహిస్తున్నందున శాంతిబృంద సభ్యత్వం కూడనీయం కాదని భావించారు. కెనడా పేరుకూడా వచ్చినప్పటికీ ఇటువంటివే ఇతర కారణాలవల్ల చేర్చలేదు.

టాన్‌జానియా అధ్యక్షుడు న్యెరేరే గాక పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ కూడా శాంతిబృందాన్ని ఏర్పాటు చెయ్యాలనే ప్రతిపాదనను వ్యతిరేకించాడు.

వియత్నామ్‌లో శాంతి పాధకుగాను ఐదుగురు సభ్యులతో ఒక బృందం ఏర్పాటు చేయాలని కామన్వెల్త్ ప్రధానుల సభ నిన్న గైకొన్న నిర్ణయాన్ని టాన్‌జానియా తీవ్రంగా వ్యతిరేకించింది.

ప్రధాని విల్సన్ నాయకత్వాన శాంతి బృందం కృషి చేస్తుందనడం కేవలం ప్రచారపు పెత్తుగదేగాని దానివల్ల ప్రయోజనం శూన్యమని టాన్‌జానియా అధ్యక్షుడు న్యెరేరే ఆయనవెంట వచ్చిన ప్రతినిధివరం భావిస్తున్నారు. బ్రిటన్ ప్రయత్నం నిష్ఫలంకావడం తథ్యమని వారు జోస్యం చెప్పారు.

అమెరికా ప్రభుత్వానికి తోడ్పడటానికి లోగడ హామీఇచ్చిన బ్రిటన్ ఈనాడు శాంతి ప్రయత్నం చేయడానికి పూనుకుంటే చైనీయులు ఎలా ఒప్పుకుంటారని టాన్‌జానియా ప్రతినిధివర్గ సభ్యుడొకరు ప్రశ్నించారు.

కామన్వెల్త్ ప్రధాన శాంతిబృందాన్ని పంపించాలనే ప్రతిపాదనను టాన్‌జానియా తీవ్రంగా ప్రతిఘటిస్తున్నదని ఆయన అన్నారు. వియత్నామ్ సమస్యను చర్చించడానికి సమావేశంలో తగినంత వ్యవధి లభించలేదని, సభ గైకొన్న నిర్ణయం అన్ని దేశాల అభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తుందనడం సబబుకాదని ఆయన వివరించారు.

ఒకవంక బ్రిటిష్ పార్లమెంట్‌లో నిపిధ పక్షాల సభ్యుల పార్శ్వధ్వానాల మధ్య ప్రధాని విల్సన్ సమావేశ నిర్ణయాన్ని గురించి ప్రకటిస్తుండగా మరొకవంక ఇలా టాన్‌జానియా ప్రతిఘటన బైటపడినది.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశం ఇట్టి ప్రయత్నానికి పూను

జర్నలిస్టులకు మరోసారి తాత్కాలిక సహాయం

వేజ్‌బోర్డును కోరాలని జాతీయ మండలి నిర్ణయం

కటక్ జూన్ 18 (ఎ టి ఐ)

వర్కింగ్ జర్నలిస్టులకు రెండవసారి తాత్కాలిక సహాయం మంజూరుచేసే విషయాన్ని రెండవ వేజ్‌బోర్డుకు నివేదించాలని భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య జాతీయమండలి నేడు ఇక్కడ నిర్ణయించింది.

తాత్కాలిక సహాయం మొదటిసారి మంజూరుచేసి ఇప్పటికే సంవత్సరందాటిపోయినదనీ అధికాశ మరికొన్ని నెలల వరకూ వేజ్‌బోర్డు తన నివేదిక సమర్పించే అవకాశం లేదనీ ఈలోగ జీవన వ్యయంకూడా పెరిగినదనీ అందువల్ల రెండవసారి తాత్కాలిక సహాయం మంజూరు చేయవలసినదిగా వేజ్‌బోర్డును కోరాలనీ జాతీయమండలి నిర్ణయించింది.

సమాఖ్య వార్షిక మహాసభ ఏర్పాటు వ్యవధిని మూడు నెలలు పొడిగించాలని కూడా ఈ మండలి నిర్ణయించింది.

లోగడ సభ జరిగిన 18 నెలలకు అంటే జూన్ 28వ తేదీ నాటికి ఈ వార్షిక సభను ఏర్పాటు చేయవలసి ఉన్నది. కాని అనూహ్యమైన పరిస్థితి తటస్థించిన కారణంగా పొడిగించవలసి వచ్చినదని మండలి తన తీర్మానంలో కారణాలను వివరించింది.

సమాఖ్య వార్షిక సభను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ శాఖ అందజేసిన ఆహ్వానాన్ని ఈ మండలి ఆమోదించింది. వచ్చే సెప్టెంబర్ 8వ తేదీ నుండి 12వ వరకూ ఈ సభ జరుగుతుంది.

న్యూయార్క్ ప్రతి

న్యూయార్క్ జూన్ 18	
నేటి ప్రారంభధర	80-07
నేటి ముగింపుధర	80-10

ఆఫ్రో ఆసియా సభలో రష్యా, మలేసియాలకుస్థానం

అధిక సంఖ్యాక దేశాలు బలపడవగలవని ఇండియా ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 18 (పి.టి.ఐ)

నియమ నిబంధనల పేరు చెప్పి ఆటంకాలు కల్పిస్తే తప్పించి ఆఫ్రో ఆసియన్ సభలో రష్యా మలేసియాదేశాలు పాల్గొనడానికే ఎక్కువ అవకాశాలు కలవని అధికార ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ వెల్లడించారు.

నిష్పాక్షికంగా వ్యవహరించగలమని ఆఫ్రోరియా ప్రభుత్వం ఇండియాకు హామీ ఇచ్చినదని ఆయన తెలియజేసారు. రష్యా, మలేసియా దేశాలు పాల్గొనాలనే విషయంపై చర్చను నివారించడానికి ప్రయత్నించబోమని కూడా ఆఫ్రోరియా ప్రభుత్వం ఇండియాకు హామీ ఇచ్చింది.

జకార్తాలో సన్నాహక సమావేశం జరిగినప్పుడు దక్షిణ వియత్నామ్‌ను కూడా ఆహ్వానించాలనే నిర్ణయం జరిగిందిగనుక దక్షిణవియత్నామ్‌కు ఆహ్వానం పంపవలసినదిగా ఇటీవల ఇక్కడికి వచ్చిన ఆఫ్రోరియన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధికి చెప్పామనిఆయన తెలియచేసారు. దక్షిణ వియత్నామ్ ప్రభుత్వానికి ఇప్పుడు ఆఫ్రోరియా ఆహ్వానం పంపినదీ లేనిదీ తెలియదని ఆయన అన్నారు.

ఆఫ్రోర్స్ సభను విజయవంతం చేయడానికే ఇండియా ప్రయత్నిస్తుందని అధికార ప్రతినిధి చెప్పారు. ఆఫ్రోర్స్ సభ ఆఫ్రికా ఆసియా దేశాల సమైక్యాన్ని చాటే కృషి చేయడం మన నిధానమని ఆయన వివరించారు. ఇతర దేశాలైనా మనం పలావా విధంగాను వ్యవహరించాలని నియంత్రిత ధోరణిలో చెప్పడానికి ప్రయత్నిస్తే అందుకు మట్టుకు మనం నిమ్మళించడం జరగదనీ కొత్తపరిస్థితులు ఉత్పన్నం కావచ్చునని ఆయన అన్నారు.

ఆఫ్రోర్స్ సభవంటి పెద్ద సమావేశాలలో కొన్ని దేశాలు ముఖాలుత్రిప్పి వ్యవహరించడం సహజమేనని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆఫ్రికా-ఆసియా దేశాల మహాసభ పక్షాన శాశ్వత ప్రాతిపదికపై ఒక కార్యాలయాన్ని నెలకొల్పాలనే సూచనను కూడా ఇండియా వ్యతిరేకిస్తున్నదని ఆయన అన్నారు.

పంచాంగం

శనివారము జూన్ 19

వ్య॥ సం॥ శ్రీ శాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర జ్యేష్ఠ కృష్ణపంచమి రాత్రి గం॥ 7-04 నిం॥ వరకు తదుపరి షష్ఠి ధనిష్ఠ రాత్రి గం॥ 11-00 ల॥ వరకు తదుపరి శతభిషం వర్జ్యం లేదు

ఉదయము అధికారులతో సంప్రదించుటకు ఇండ్లు కొనుగోలు చేయుటకు క్రిడారంగమునకు అనుకూలము

మధ్యాహ్న సాయింసమయములు వ్యాపార ఆర్థికసంబంధం విషయములకు ప్రత్యుత్పత్తికు ఒప్పందాలకు అనుకూలము

వ్యాపార రంగం - బంగారము వెండి ప్రజ జనవరి స్టాకులు షేర్లు ధర తగ్గు నూనెగింజలు ధర పెరుగును

ఆంధ్రభూమి

శనివారం, 19 జూన్ 65

సరిదిద్దవలసిన తారుమారు విలువలు

సాయినిక ఎరువుల కొరత రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నట్లు మంత్రి శ్రీ బలరామి రెడ్డి మద్రాసులో అన్నారు రాష్ట్రానికి ఆరు లక్షల టన్నుల ఎరువులు అవసరమైతే వచ్చే సంవత్సరానికి రెండుమూడులక్షల టన్నుల కంటె ఎక్కువ కేటాయింపు కేంద్రం చేసేటట్లు లేదట కొరత ప్రభావ ఆహారోత్పత్తిపై పడుతుందని శ్రీ బలరామిరెడ్డి భావిస్తున్నారు

పదిహేను సంవత్సరాల ప్లానింగు తర్వాత కూడా ఎరువుల ఉత్పత్తి సరఫరా పరిస్థితి యింత హీనంగా ఉండంటే పాలకవర్గపు అసమర్థతనూ దూరదృష్టి రాహిత్యాన్ని తలుచుకుని బాధ పడడమే తప్ప ప్రజలు చేయగలిగినది ఏమీ లేదు కేంద్ర ప్రభుత్వం ఏవేవో సంజాయిషీలు చెపుతుంది గణాంక వివరాలిస్తుంది అవన్నీ నిష్ప్రయోజనం సంజాయిషీలవల్ల సమస్యలు పరిష్కారం కావు శ్రద్ధ, ముందు చూపు, సరియైన ప్లానింగు ఉంటే యీ కొరత పర్వడేదికాదు వేలకోట్ల రూపాయిలు వ్యయ చెసి భారీ ప్రాజెక్టులు నిర్మించి లక్షలాది ఎకరాలకు నీరు సరఫరా చెయడానికి ఏర్పాట్లు చేస్తున్నవారు దానితోపాటు ఎరువుల స్వయం సమృద్ధి సాధించడానికి ముందే మేల్కొనవద్దా? ప్రాథమికంగా మనది వ్యవసాయి దేశమని ప్రతి వీధిలా తరు రాజకీయజ్ఞాయకునికీ తెలుసు కనీసం ఆ రంగాన్నైనా సక్రమంగా అభివృద్ధి పరచలేక పోయారు పథకాలు ఆకాశమంత ఎత్తు, ఫలితాలు అంగుష్ఠ మాత్రం కెనడా ఆస్ట్రేలియా అమెరికా వగైరా దేశాలు ఆహార సహాయం చెస్తున్నంత కాలం పరవాలేదని పాలకవర్గపు ధీమా

పోని ఉన్నంత మేరకు ఎరువులు సక్రమంగా సమర్థంగా న్యాయంగా సరఫరా అవుతాయా అంటే అదిలేదు సరఫరా యంత్రాంగంలో బోలెడంత అవినీతి ఎరువులలో కల్తీ ఎస్తున్నారు కొరత ఏర్పడినప్పుడు తన్మూలంగా అక్రమాలూ అవినీతి విజృంభించి సమాజం కలుషితం కావడం అనివార్యం

ఏ రంగం తీసుకున్నా అలాగే ఉంటే ప్రధాన ద్వారి గ చూడబోతే ప్రాథమిక స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు అంతా గందరగోళమే పాఠశాలల సంఖ్య ఎక్కువవుతున్నట్లు గణాంక వివరాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటిస్తూ వేనవి సెలవుల అనంతరం స్కూళ్ల దృశ్యం చూస్తే పరమ దారుణంగా ఉంది పాఠశాలలు వ్యాపార సంస్థలుగా మారిపోయాయి పసి విద్యార్థికి ఒకటవ తరగతిలో ప్రవేశ కావాలన్నా వందల కొద్దీ రూపాయిలు ముడుపు చెల్లించవలసి వస్తున్నది ఇంగ్లీషు మీడియమ్ స్కూళ్లయితే యిక చెప్పనక్కర లేదు డబ్బు లేనివారు చదువుకో కూడదు కాంగ్రెస్ సోషలిస్టు సమాజంలో అదీపరిస్థితి ప్రభుత్వం జోక్యం చసుకోదు దూరంనుండి తమాషా చూస్తూంటుంది పాలకుల అధికారుల పిల్లలకు ఎటువంటి యిబ్బంది లేదు వారింలా ఖరీదైన ఇంగ్లీషు మీడియం స్కూళ్లలో చదువుతారు

ఇంగ్లీషు భాషను తొలగించాలని ఒకవంక రాజకీయ నినాదాలు ఇంకొక వంక ఇంగ్లీషు స్కూళ్లకు ఎన్నడూ లేనంత గిరాకీ! భారతదేశం అనే దొక అలక్రిందుల ప్రపంచం ఇక్కడివిలువలన్నీ తారుమారుగా ఉంటాయి

ఆహార ధాన్యాల సరఫరా వ్యవహారం అనునిత్య అనుభవిస్తూనే ఉన్నాము చక్కెరి సంగతి సరేసరి

కొరత లేని రంగమేది? పాలకు కరువు, కూరగాయలకుకరువు, బస్సుల్లో రైళ్లలో బట్టలుకరువు కొత్తగా కిరసనాయిలుకూ డీజిల్ ఆయిల్‌కూ కరువు ప్రారంభమైంది ఇనుముకు ఉక్కుకు సిమెంటుకు — అన్నిటికీ కరువు.

రక్షణ సామగ్రి కొన్ని కలత పరిశ్రమలస్థాపన కోసం ఆధునిక ఆయుధాల కోసం-విదేశాలపై ఆధారపడడంలో అర్థముంది అంతే గాని నిత్యజీవితావసరాలలో అమాంబాపతు అన్నింటికీ కొరత ఎర్పడి నానాటికీ ఎక్కువవుతున్నదంటే అర్థమేమిటి? ప్లాన్ గూ పాలక వర్గ విధానాలూ తప్పుదారి పట్టినట్లు కాదా?

దేశ జనాభా మట్టుకు దినదినాభివృద్ధిగా పెరుగుతున్నది, రాజకీయ పెత్తందారుల సంఖ్య పెరుగుతున్నది వారి శిష్య ఉపన్యాసాలూ ప్రబోధాలూ వాగ్దానాలూ పెరుగుతున్నాయి పదవీవ్యామోహం అవినీతి లంచగొండితనం కులమత ప్రాంతీయతత్వాలు మొదలైనవన్నీ తామరతంపరగా పెరుగుతున్నాయి

పాలకవర్గ-లో అత్యధికులకు దళారీ మనస్తత్వం పట్ల సీరియస్‌నెస్ లేదు తమ బాధ్యతలను తెలికగా తీసుకుని కాలక్షేపం చేస్తున్నారు నిరంతర సంచారం ప్రారంభోత్సవాలూ పూలదండలూ అవే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు ఇలాగ తారుమారులు విలువలు సరిదిద్దగలిగిన దయుడు కానరావడం లేదు

ఉత్తర వియత్నామ్‌లో రెండు అమెరికన్ విమానాల కూల్చివేత

హనోయి జూన్ 18 (రాయిటర్)

నిన్న ఉత్తర వియత్నామ్‌పై దాడి చేసిన అమెరికన్ విమానాలలో రెండింటిని కూల్చివేసినట్టు ఉత్తర వియత్నామ్ వార్తా సంస్థ రాత్రి ప్రకటించింది నివేదిక రాష్ట్రం సరిహద్దులు అమెరికా విమానాలు జరిపాయని హోహోయ్ విమానాలు వాటిని ఎదుర్కొన్నాయని వార్తా సంస్థ ప్రకటించింది

రాజకీయ పర్యావలోకనం

అల్జీరియా సమావేశం: రష్యా సభ్యత్వ ప్రతిపాదన

రెండవ ఆసియా ఆఫ్రికా దేశాల అగ్రనాయక సమావేశం ఈ నెలాఖరున అల్జీర్సులో జరుగుతుంది

ఎదేళ్ల క్రితం బాండుంగ్‌లో జరిగిన మొదట సమావేశం గొప్ప ప్రాముఖ్యత గలది నూతనంగా విముక్తిచెందిన దేశాలు స్వతంత్ర సర్వాంగ సహాధికార దేశాలుగా తొలి చర్యగను అనుకుంటున్న సమయంలో 29 దేశాల ప్రతినిధులు అక్కడ సమావేశమయ్యారు పరిణామ దిశనుండి వీస్తున్న సామ్రాజ్యవాద శీతల వాయువులనుండి యీ తరుణ రాజ్యాల స్వాతంత్ర్యాన్ని కాపాడడమేలాగ అనేదే ఆ సమావేశపు ప్రధాన కర్తవ్యం అయింది లప్త ప్రధానాని సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా కసిసాగే పోరాటంలో అన్నిటి కంటే ఎక్కువగా ఐక్యత కావాలి ఈ ఐక్యత అవశ్యకతయే బాండుంగ్‌కు అందరికీ అనుకువచింది

సామ్రాజ్యవాద వ్యతిరేక ఆసియా ఆఫ్రికా ఐక్యసంఘటనకు అనుకూలపు వాదులను పెంచడి ఆ విధంగా అంతర్జాతీయ సౌహార్దాలకు ఒక నూతన శక్తి ఒక కొత్త గొంతు ఉద్భవించింది దానిని సామ్రాజ్యవాదం ఎంత సూక్ష్మం నిండుగా చేయజాలదు

బాండుంగ్ సమావేశానంతరం గత పదేళ్లలోనూ చాలా ముఖ్యమైన మార్పులు సంభవించాయి బిట్టు వలసలైన ఎజెన్ హాంకాంగ్ పోర్చుగీసు ఆక్రమణ క్రింద నున్న లైమర్ ముఖ్యాలు తప్ప ఆసియా ఖండంలో వలసప్రాంతాల విలేకుండాపోయాయి ఆఫ్రికా ఖండంకూడా గుర్తుపట్టరానిది నీలులేనంతగా మారిపోయింది

కాని వలస విధానం ఇంకా బ్రతికే వుంది. అంగోలా మొజాంబిక్ దక్షిణ ఆఫ్రికా మలేషియాలు ఇలా పట్టుకుని వేలాడడానికి అన్నిటిని తగించి ప్రయత్నిస్తోంది లక్షలాది ప్రజలింకా సామ్రాజ్యవాద రక్షణ క్రింద నున్న జాత్యహంకార పరిపాలనలోపడి మ్రగ్గుతూ వున్నారు ఆసియాలో కొన్ని పెద్ద భూభాగాలే వాస్తవంగా అమెరికన్ దురాక్రమణక్రిందవున్నాయి

విముక్తిపొందిన దేశాలన్నిటికి తమ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం దాన్ని పటిష్ఠంచేసుకోవడం అనేదే ఇంకా ప్రధాన ఆవశ్యకతగా క్రింద కాని వారికి ఇంకో కర్తవ్యంకూడా వుంది అదేమిటంటే తమ జాతియ జీవితాన్ని పునర్నిర్మాణం గావించుకోవడం ఆర్థిక సాంఘిక సంస్కరణల ద్వారాను జాతియ ఆర్థికవ్యవస్థనుసర్దుకుంటూ దాన్ని నిరక్షరాస్యతను అలసత్వాన్ని సమూలించడం ద్వారాను జాతియ జీవన ప్రమాణాలను పెంచడం ద్వారానూ ఆ పని సరవేర బడుతోంది వీటిలో చాలాదేశాలు సోషలిజం మార్గదర్శిగాగా అనుసరించాలని వుంది పురోగమనం సాగించడానికి దేశాలన్నిటికీ శాంతి అనేది తప్పనిసరిగా కావాలి అందుచేతనే ఆ దేశాలు శాంతి పెంపొందించ ప్రతి చర్యను బలపరుస్తున్నాయి దానిని బలహీనపర్చే ప్రతి చర్యను వ్యతిరేకిస్తున్నాయి

ఈ సమావేశపు కార్యక్రమం ఆసియా ఆఫ్రికా ఖండాలలో సామ్రాజ్యవాదాన్నీ వలస విధానాన్నీ వ్యతిరేకిస్తూ ప్రపంచ శాంతిప్రదత ఏర్పడడానికి అభ్యుదయపరే శక్తులన్నిటిని ఒక్కటి పర్చడానికి తగిన తన ఎజాలు మనదిగా వుంది అది ఈనాడు ప్రత్యేకించి ముఖ్యం ఎందుచేతనంటే దురాక్రమణ

"పరిశీలకుడు"

పూర్తిగమైన అమెరికన్ సామ్రాజ్యవాదం నేడు తరుణ రాజ్యాలపైన జాతియ విమోచ నోద్యమాలపైన ప్రత్యక్ష సాయుధ దురాక్రమణకు పూనుకుంది ఎయితనామ్ కాంగో డొమినికన్ రిపబ్లిక్ లే అందుకు ఉదాహరణలు

సోవియట్ యూనియన్ కాండుంగు సమావేశానికి నంతోషించింది ఆ సమావేశపు నిర్ణయాలకు సంబంధించి అయితే సోవియట్ యూనియన్ ఆ సమావేశంలో పాల్గొనలేదు పాల్గొనాలనే సూచనకూడా ఎవరినుండి రాలేదు అప్పుడు విదేశ వ్యవహారాల మంత్రి విముక్తులైన ఆసియా ఆఫ్రికా దేశాలు సన్నిహితమైన పరస్పర అవగాహన సహజీవనము అనే ఆసియాలో ఐక్యంగా వున్నాయి

కాని నేటి పరిస్థితి చాలా భిన్నంగా వుంది ఆసియా ఆఫ్రికా ఉద్యమంలోనే కొన్ని విచ్ఛిన్నకర శక్తులు బయలుదేరాయి అని ఆ ఉద్యమాన్ని చీల్చడానికి ప్రధానంగా సోషలిస్టు దేశాల నుండి అంతర్జాతీయ కార్మిక ఉద్యమం నుండి దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి ఈ పరిస్థితిలో అల్జీర్స్ సమావేశంలో సోవియట్ యూనియన్ కూడా పాల్గొనాలని కోరే దేశాలను మనం అర్థం చేసుకోగలం సోవియట్ యూనియన్ పాల్గొనడానికి వీలులేదని చెప్పే ప్రతివాదనకు వారు మాధానం చెప్పారు

సోవియట్ యూనియన్ ఒక పెద్ద ఆసియా దేశమనీ అది ఆసియా ఖండంలో అయిదింట రెండు వంతులు ఉందనీ చైనా- భారత దేశం ఇండోనేషియా పాకిస్తాన్ బర్మా జపాన్ దేశాలన్నీ కలిపితే వుండే వైశాల్యం కంటే దాని వైశాల్యం ఎక్కువ అనీ పేర్కొన్నాము ఆసియాఖండంలో 9 సోవియట్ రిపబ్లిక్‌లున్నాయి అలాంటప్పుడు సోవియట్ యూనియన్ ఆసియా దేశం కాదని ఎలా చెప్పగలరు?

రెండవ ఆసియా ఆఫ్రికా సమావేశంలో సోవియట్ యూనియన్‌కు ప్రాతిధ్యంవుండాలని 1964 ఎప్రిల్‌లో జకార్తాలో జరిగిన సన్నాహక సమావేశంలో ప్రయత్నపడిన ప్రతిపాదనను ఆసియా ఆఫ్రికా దేశాలలోని పలువురు ప్రాయం బలపర్చారు ఆసియా ఆఫ్రికా పత్రికలు సోవియట్ యూనియన్‌ను ఒక పెద్ద ఆసియా రాజ్యంగానే పరిగణించాయి అల్జీర్స్‌లో జరుగబోయే మహాసభలలో ఆ దేశానికి పూర్తి ప్రాతిధ్యం వుండాలని కోరుతూ వ్రాశాయి

అల్జీర్స్ మహాసభలకు తాను పాల్గొనే సమ్మతిని సోవియట్ యూనియన్ లేవదీయక పోవడంవల్ల ఆ మహాసభ పట్టదానికి అర్హత లేదని భావించకూడదు

సోవియట్ యూనియన్‌కు సమావేశంలో ప్రాతిధ్యం వుండాలని జకార్తా సన్నాహక సమావేశంలో యబడిన ప్రతిపాదనకు ఆ దేశం తన అనుకూలతను తెల్పింది సామ్రాజ్యవాదాన్ని అన్నిరకాల వలస దోపిడిని వ్యతిరేకించే శక్తులన్నిటిని ఐక్యపరచడమేఆశయంగా వున్నంతవరకూ రెండవ ఆసియా ఆఫ్రికా దేశాల మహాసభను తాను బలపరుస్తున్నానని సోవియట్ ప్రభుత్వం ఇప్పటికప్పుడే రెండుసార్లు ప్రకటించింది

సామ్రాజ్యవాదానికి వలస విధానానికి వ్యతిరేకంగా జరిగే పోరాట విషయంలోనూ ప్రపంచ శాంతిని నెలకొల్పడంలోనూ అత్యంత ఆసక్తిగల పెద్ద ఆసియా రాజ్యమైన సోవియట్ యూనియన్ యీ [illegible] చేయడానికి తనకు నేతృత్వం వేస్తుంది

యుద్ధ సన్నాహాలలో పాకిస్తాన్‌కు చైనా తోడ్పాటు

న్యూఢిల్లీ జూన్ 18 (యు ఎన్ ఐ)

సైనిక సంబంధమైన వ్యవహారాలలో యుద్ధసన్నాహాలలో పాకిస్తాన్‌కు చైనా సలహా సహకారాలు క్రమంగా పెరుగుతున్నట్టు ఇక్కడికివచ్చిన సమాచారంద్వారా తెలిస్తున్నది

తూర్పుపాకిస్తాన్ సరిహద్దులో నిమిమిషులైన పాకిస్తాన్ రైఫిల్ దళాలు చెందిన సైనికులకు శిక్షణ నివ్వడానికి తొలుత కొందరు చైనా సైనికాధికారులు వచ్చారు

చైనావారు సరిహద్దు ప్రాంతాలలో అనేకపోట్ల కొత్తగా రహదారులు వ్యాపార సంస్థలు నెలకొల్పినారు పలువురు చైనా స్త్రీలు పాకిస్తాన్ సైనికాధికారులను వివాహం చేసుకుంటున్నారు

ఢాకాలో మైనామతిలో ఇతర సైనిక కేంద్రాలలో శిక్షణ పొందుతున్న సైనికులకు గెరిలా పోరాట పద్ధతులు నేర్పుటానికి తొలుత 1963లో చైనా సైనికాధికారులు ఈ కేంద్రాలకువచ్చారు గా యతు ప్రమంగ యీ ప్రాంతాలకు వచ్చే చెయియిలసంఖ్య పెరిగుతూ వచ్చింది

ఇదే సంవత్సరం డిసెంబరు లో తూర్పు పాకిస్తాన్‌లో రిహాడు జిల్లాపరదీనాజ్‌పూర్‌లో తెంతూలియా బంగ్లా బంధ ప్రాంతాలను సందర్శించడానికి వచ్చిన పాకిస్తాన్ సైనికాధికారులు వెంట చైనా సైనికాధికారులు కూడా వచ్చారు

గత సంవత్సరం జెస్సోర్ వద్ద పాకిస్తాన్ చైనా సైనికాధికారులకుమధ్య పాకిస్తాన్ సైనికాధికారులకు ఆధునిక యుద్ధపద్ధతులు వ్యూహం ఎత్తడంలో శిక్షణ కే విషయంపైచర్చలు జరిగినవి

ఒక సంవత్సరం తరువాత అదేసంవత్సరం మార్చిలో కొందరు చైనా సైనికాధికారులు సరిహద్దులోని ధంగపూర్ జిల్లాలోని అనేక ముఖ్యప్రదేశాలను సందర్శించారు మరోసారి గడచిన తరువాత ఇదేజిల్లాలో లాల్ మొనిర్హాట్ ప్రాంతంలో విమానాశ్రయం నిర్మాణం విషయంలో పాకిస్తాన్‌కు సహాయపడడానికి ధంగపూర్ జిల్లాలోని కొన్ని ముఖ్య ప్రదేశాలను సందర్శించారు

సైనికులకు శిక్షణ గరపడానికి అదే సంవత్సరం జూలైనెలలో కొందరు చైనా సైనికాధికారులు ఖుల్నా జెస్సోర్ సైనిక శిక్షణ కేంద్రాలను సందర్శించారు

ఆగస్టు నెల ప్రాంతంలో కుష్టియా జెస్సోర్ విమానాశ్రయాల విస్తరణ కార్యక్రమాలు జరుగుతున్నాయి చైనా సైనికాధికారులు నియమింపబడినారు

చైనా సైనికాధికారులు 1963 సంవత్సరంనుండి ఢాకా చిటగాంగ్ జెస్సోర్ కదితర సైనిక శిక్షణ కేంద్రాలలో అవ్వారా పలుచోట్లకు అధునిక ఆయుధాలతోపాటు శిక్షణనిస్తున్నారు

8 లక్షల రుణం

నారకు గుడివాడ మునిసిపాలిటీ అభ్యర్థన

హైదరాబాద్ జూన్ 18 (యు ఎన్ ఐ)

మంచినీటి సరఫరా పథకం అమలుకు 8 లక్షల రూపాయల రుణంమంజూరుకు గాను గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

జాన్సన్‌కు ఇచ్చిన సమాధానంపై శాస్త్రి విశదీకరణ

లండన్ జూన్ 18 (పి టి ఐ)

ఆసియాలో శాంతి నెలకొల్పడానికి తగిన సహకారం అందించవలసిందిగా కోరుతూ ప్రెసిడెంట్ జాన్సన్ పంపిన ఆహ్వానానికి తను ఇచ్చిన సమాధానంగురించి అటవాలో తను చెప్పిన విషయాలను పత్రికలు తప్పుగా ప్రకటించాయని ప్రధాని లాల్ బహదుర్ శాస్త్రి నిన్నఇక్కడ అన్నారు

శ్రీ శాస్త్రి గౌరవార్థం భారతీయ జర్నలిస్టుల సంఘం ఏర్పాటుచేసిన విందు సమావేశంలో మాట్లాడుతూ ఆసియాలో శాంతి పర్మమెంటు సమావేశాలు జరిగే కారణంగా అప్పుడుతను వాషింగ్టన్ వెళ్ళడం సాధ్యపడదని మాత్రమే చెప్పానని ప్రధాని ఒక అమెరికన్ విలేకరితో చెప్పారు

అనుకూలమైన సమయంలో అమెరికా పర్యటనను నిషేధించినట్టు తను చెప్పలేదని ప్రధాని శాస్త్రి అన్నారు

అల్జీర్స్ సభలో రష్యా పాల్గొనడానికి చైనా తీవ్ర ప్రతిఘటన

టోక్యో జూన్ 18 (పి టి ఐ)

ఆసియా ఆఫ్రికా మహాసభల ఎలిగేమేనా మహాసభలలో సోవియట్ రష్యా పాల్గొనడాన్ని మాత్రం తాము ప్రతిఘటించి తీరతామని చైనా నేడు హెచ్చరించినది

అల్జీర్స్ మహాసభలో పాల్గొనే అర్హత రష్యాకు లేదని వివరిస్తూ ఒక వరశీలకుడు వ్రాసిన వ్యాసాన్ని పెకింగ్ దిన పత్రిక పీపుల్ డైలీ నేడు ప్రముఖంగా ప్రకటించినది

చైనా రష్యాల మధ్యగల సైద్ధాంతిక విభేదాలవల్ల చైనా రష్యాను వ్యతిరేకించడంలేదనీ రష్యా ఆసియా ఆఫ్రికా ఖండాలలో రేకెత్తించిన గేశంకారణంగా ఈ సభలకు హాజరుకావాలన్నా చైనా వ్యతిరేకిస్తున్నదని ఇదొక ప్రతిపాదిత సమస్యఅని ఈ సమస్యపై ఏ విధమైన రాజీకి దిగరావడం జరుగదని ఈ వ్యాసంలో స్పష్టంచారు

ఈ మహాసభ ఫలితాలు పరిణామాలు ఎమైనప్పటికీ రష్యా ఈ మహాసభలో పాల్గొనాలన్న అనుచితమైన కోర్కెను చైనా ప్రతిఘటించితీరుతు దని పీపుల్ డైలీ ఈ వ్యాసంలో ఉద్ఘాటించినది

ఒక్క తలక్రిందులై ముగ్గురి మృతి

జమ్మూ జూన్ 18 (పి టి ఐ)

ధార్-ఉధంపూర్ రోడుపై ఒక బస్సు [illegible] ముగురు ప్రయాణికులు మరణించడం 22 మంది గాయపడటం జరిగినది

జనవాణి

శ్రీశైలం కేంద్రంగా కొత్త జిల్లా ఆవశ్యకత

ఆర్యా!

గుంటూరు బ్రూరు కర్నూలు జిల్లాలలో దూరప్రాంతపు తాలూకాలను ఎడబాటు కలగకుండా సులభంగా ఎర్పాటుచేసే ప్రతిపాదిత ప్రతిపత్తి వున్నట్టు తెలుస్తున్నది ఈ ప్రస్తావ జిల్లాకు ఒంగోలు లేదా నర్సారావుపేట లేక మార్కాపురం పట్టణాలలో ఒకదాన్ని కేంద్రంగా ఏర్పాటుచేయవలసిందిగా ఆయా ప్రదేశాలకు చెందిన ప్రముఖులు ప్రభుత్వానికి సూచించడం జరిగింది

రాష్ట్ర రాజధాని నగరంనుండి వెలువడే ఒక ప్రముఖ తెలుగు దినపత్రిక (ఆంధ్రభూమి)లో ఇటీవల ప్రచురితమైన సంపాదకీయంలో మార్కాపురం కేంద్రంగా శ్రీశైలంజిల్లా పేరిట ఈ జిల్లాను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు ప్రముఖులు రాష్ట్ర పభుత్వానికి చేసిన సూచన తగిన రీతిన వారు ఎర్పడిన అభిప్రాయాన్ని తమ దృష్టికి తీసుకొని రావాలన్న సంకల్పం కలిగి దీనిగురించి నర్సారావుపేట మార్కాపురం పట్టణాలను కేంద్ర స్థానాలుగా కల్పిస్తే జిల్లాను ఏర్పాటు చేసే దానికన్న శ్రీశైలం కేంద్రంగా శ్రీశైలంజిల్లా పేరిటదీని ఏర్పాటు చేయడం వాంఛనీయం అని విధంగా దీనిని ఏర్పాటు చేసే పక్షంలో దీని ఏపట్టణంగా రూపొందించాలి అన్న ప్రశ్న లేకుండా అవకాశముండదు అంతే కాక శ్రీశైలం క్షేత్రం పరిసరపుణ్య క్షేత్రాలు పట్టణ ప్రాంతాలుగా ఇతోధికంగా అభివృద్ధి చెందడానికి అక్కడ దేవాలయాల ఆదాయం పెరగడానికి వీలేర్పడగలదనడంలో సందేహం లేదు రిపాలనా సౌకర్యం దృష్ట్యా శ్రీశైల క్షేత్రానికిదూరంగావున్నఒంగోలు తాలూకాలోని గ్రామాలను వాటికి దగ్గరలో వున్న నెల్లూరు జిల్లాలో కలిపేసి ఎయిడానికి శ్రీశైలంకేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు చేయడానికి ఈ మూడు జిల్లాలకు చెందినవారెవరూ ఆక్షేపణ తెలుపరని ఆశిస్తున్నాను

జి వి రమణరావు

వికిందరాబాద్

స్వాతంత్ర్య రక్షణ పవిత్ర కర్తవ్యం

ఆర్యా!

నైనా దురాక్రమణ సమయంలో ఎదురైన అవమానంతో జాతి క్రుంగిపోతుండగా ఇది చాలదన్నట్టు పాకిస్తాన్‌కూడ కచ్ సరిహద్దులో పెద్ద పెట్టున దురాక్రమణ జరిపింది వారిని మన సైన్యము తరిమివేసి ఖాళీ వారు ఇంకా మన భూభాగాన్నైతే తిష్ట వేసుకు కూర్చున్నారు పోరాట విరమణ రాజీచర్చల విషయమై ఎడతగని సంప్రతింపులు జరుగుతున్నాయి

ఈవిధముగాఎన్నిసార్లు ఎన్నిరోజులు మనము శాంతి శాంతి అంటూ కూర్చుంటాము? ఇక ఇలా జరగడానికి వీల్లేదు మనము దృఢసంకల్పులమై శత్రువును తరిమికొట్టడానికి ఆయత్తం కావడం ఎంతైన అవసరం

వెంటనే దురాక్రమణ దారులను గెంటివేయడానికి తగిన చర్యలు తీసుకొని ఎందరో మహాపురుషుల త్యాగఫలముగా సిద్ధించిన మన స్వాతంత్ర్యమును నిల్పుకొందాము ఇదే మన దృఢసంకల్పము

చెన్నూరి బాబురావు

బూరం జవార్దన్

హయాత్‌నగర్

గుండ్లచెరువు ఆనకట్ట నిర్మాణం

ఆర్యా

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకా గుండేడు గ్రామంలో గుండ్లచెరువు క్రింద తరి ఆయకట్టు మూడు వందల ఎకరములు ఉన్నవి

ఏ సంవత్సరం కూడా ఈ భూమి మొత్తం సక్రమంగా సేద్యం కావడం లేదు ప్రతి సంవత్సరం రైతులు వెయ్యి రూపాయలు ఖర్చుచేసి రమలాపురం చెరువు దగ్గరనుండి వాగు నుండి ఒక కాల్వతీసి గుండ్లచెరువు ఆయకట్టు క్రింద ఉన్న తరి భూమికి సేద్యం చేయవలసి వస్తున్నది ఇంతగా శ్రమపడి నీరుతెచ్చుకున్నా యీభూమి మొత్తం సక్రమంగా సేద్యం కాదు ప్రస్తుతం యీ కాల్వకు చాలా చోట గండ్లు పడి నీరు రాక సెరులుచెల్లిపోతున్నవి రైతులు యెన్నో విధాల దర ఎట్టుకున్నప్పటికి రెండు సంవత్సరాలుగా పరిస్థితి పర్యవసానగా [illegible] చర్యలు ఆయకట్టు పర్యాటం ప్రారంభించడానికి ప్రభుత్వం ఎ విధమైన చర్యలు అనుసరించబోవడం విచారకరం మైనర్ ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యతనుకొనడం జరుగుతుంది ప్రభుత్వం దీనికేవగే ప్రకటిస్తున్నా అచరణలోమాత్రం అందుకు విరుద్ధమైన పైన తెలిపిన అవలంబిస్తున్నదనడానికి గుండ్లచెరువు ఆనకట్ట నిర్మాణంలో ఆలస్యమే నిదర్శనం

సిరిపురం గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లు

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం జూన్ 18

ఇక్కడికి 14 మైళ్ళ దూరాన వున్న సిరిపురం గ్రామం కల్పించిన విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యానికి పౌదరాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం లోకేశ్ రెడ్డి పారంభోత్సవం చేస్తూ వ్యవసాయోత్పత్తుల అధికం చేయడానికి విద్యుచ్ఛక్తిని వినియోగించుకొనవలసిందని రైతులకు విజ్ఞప్తి చేశారు జిల్లాలోని గ్రామాల ప్రగతికి జిల్లా పరిషత్తు చేస్తున్నదని అయనవ్రస్తావించారు విశాఖపట్నంలో కళాశాల సాంచకానికి అవసరమైన నధులను సేకరించడానికి స్థానిక వర్తకసంఘం సుమారు పర్చియంపట్ల జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ లోకేశ్ రెడ్డి హామీనిచ్చారు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ ముద్దా వీరపల్లిప్ప మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య పరిశుభ్రతమలమంత్రి డాక్టర్ యం చెన్నారెడ్డి జన్మస్థానమైన సిరిపురం గ్రామానికి విద్యుచ్ఛక్తి సౌకర్యం లభించినందుకు హర్షాన్ని వెల్లడిస్తూ ఈ సందర్భంలో సిరిపురం గ్రామస్థుల అభిప్రాయాలను తెలిపారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వ్యవసాయోత్పత్తులను పెంచడానికి కృషి యవల సిందనిరి ఈ సభకు సభాధ్యక్షత వహించిన పౌదరాబాదు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్ చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు సభలో విశాఖపట్నం అర్బన్ డి పి వో శ్రీ మహబూబ్ అలీ విశాఖపట్నం గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ [illegible] విశ్వనాథం కూడా ఉపన్యసించారు అతను ముందు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎ లాల్ రెడ్డి అతిథులకు స్వాగతంచెప్పారు ఆయన ముఖ్య అతిథులను పుష్పమాలాలంకృతులను చేశారు సిరిపురం గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ బి వి రాఘవాచారి నివేదికను చదివారు సభకు జిల్లాలోని పెద్దమంది అధికారులు హాజరైనారు

జమ్మికుంటలో సహకార శిక్షణ శిబిరం

జమ్మికుంట జూన్ 18

ఈ నెల 10వ తేదీనుండి కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో సహకార సంఘములలో పనిచేయు కార్యదర్శి - మేనేజర్లకు శిక్షణా తరగతులు ప్రారంభమయినవి జమ్మికుంటలోగల అన్ని పారిశ్రామిక సహకార సంఘం ఆవరణలో ఈ తరగతులు ప్రారంభింపబడినవి పరిసర గ్రామాలలోగల 80 సహకార సంఘములకు చెందిన కార్యదర్శి మేనేజర్లు ఈ తరగతులకు హాజరవుతున్నారు

ఈ తరగతులలో సహకార సంఘములు నడుపు విధానము సహకార సూత్రములు లెక్కలు వ్రాయు పద్ధతులు పట్టుబడి సందేహాలకు తగు సమాధానములు యిచ్చు పద్ధతులను బోధిస్తారు ఈ తరగతులను సహకార విద్యా ప్రచారకులు శ్రీ యం నాగేశ్వర్ రావు యీ నిర్వహిస్తున్నారు

కరీంనగర్ జిల్లా దక్షిణభాగంలో గల హుజూరాబాద్ తాలూకాలో ఇంతవరకు సహకార విద్యాప్రచారం క్రింద ఈ తరగతులు నిర్వహించబడుతున్నవి ఆ తరువాత వెంటనే సుల్తానాబాద్-మంథెన తాలూకాలలో ఈ పథకము అమలుజరుపబడుతుంది

ఈ పథకము క్రింద ఇంతవరకు 47 మంది కార్యదర్శి మేనేజర్లు 712మంది మేనేజింగు కమిటీ సభ్యులు 217మంది సాయకులు శిక్షణపొందినారు

రీడింగ్ రూములో సౌకర్యాలు

ఆర్యా!

నగరంలో ఛాదునిపాదరలిలోగల ప్రాంతంలోగల ఆజాద్ వాచనాలయము పాఠకులు చదువుకొనుటకు వీలుగా కార్పొరేషన్ వారు వివిధ దినపత్రికలను మరియు మాస వార పత్రికలను వీనికి తోడుగా ప్రాంతీయ భాషలలో ఇతర పుస్తకములను అందజేస్తున్నారు ఇందులకు మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు అధికారులు అభినందనీయులు

కాని వాచనాలయమునకు వచ్చిన పాఠకులు రాత్రి వేళలో పత్రికలను చదువుకొనుటకు వీలుగా విద్యుచ్ఛక్తి ఏర్పాటులేవు క్రొత్త భవనానికి తగిన ఆధ్యానవనం చికట్లో అందవికారముగా నున్నవి విద్యుచ్ఛక్తి ఏర్పాట్ల విషయమై ఒక ఏడాదిగా మున్సిపల్ కార్పొరేషన్ అధికార్లతో ఉత్తర ప్రత్యుత్తరములను జరుపుతున్నాము కాని నేటికీ వారు ఎలాటి చర్యలు చైనవడ

వాణిజ్య భూమి

ఉస్మాన్ షాహీ మిల్స్, ఆజమ్‌జాహీ మిల్స్ వాటాధర మరింత పెరుగుదల

హైదరాబాద్, జూన్ 18

నేడు కూడా హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో టెక్స్‌టైల్స్ కంపెనీల వాటాలలో వ్యాపారం బాగా జరిగింది. ఉస్మాన్ షాహీ మిల్స్ వాటాల ధర 4 రూపాయలు పెరగగా ఆజమ్‌జాహీ మిల్స్ వాటాధర ఒక రూపాయి పెరిగి 47-00 వద్ద ముగిసింది.

ముగింపు ధరలు (జూన్ 18)

అర్జెంటీనా వాటాల జాబితా:-

టెక్స్‌టైల్స్: ఆజమ్‌జాహీ 47-00 డి.వి.ఆర్, 65-00, ఎమ్.ఎస్ 3.1-50 సిర్‌సిల్క్ 6-41, ఉస్మాన్‌షాహీ 32-00 సూర్యలక్ష్మి 10-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00, వెస్టర్న్ టెక్‌స్టైల్స్ 75-00, తెలంగాణా 10-00.

ఇంజనీరింగ్స్:- ఆల్విన్ మెటల్స్ 11-31, హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 20-00, హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ (కొత్త భాగం చెల్లించినది) 7-50, మోడెర్న్ ఇండియా 10-00, ఆంధ్రా ఫౌండ్రి 7-59.

కెమికల్స్:-కెమికల్ అండ్ ఫార్మ్ న్యూట్రల్ 15-00. కెమికల్ ఫెర్టి లైజర్స్ 7-50, బయోకెమికల్ అండ్ సింథెటిక్స్ 4-62, కోరమాండల్ ఫెర్టి లైజర్స్ 10-12.

మిశ్రమజాబితా:- సింగరేణి 9-75; వజీర్ సుల్తాన్ 32-50; తుంగభద్రా ఇండస్ట్రీస్ 10-00 కోల్‌స్టార్ 5-75; అప్పెస్టాస్ సిమెంట్ 36-00; పోటర్స్ 12-00; పన్నమ్ సిమెంట్ 100-00; ఇండియన్ టెలాసేటర్స్ 100-00; ఆటోఫీడ్ లిమిటెడ్ 47-00; సిర్పూర్ పేపర్ 11-12 నిజామ్‌సుగర్ 58-40.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం 1976) 97-25; 4 1/2 శాతం (1974) 97-75; 4 1/4 శాతం (1970) 97-00; (1972) 92-00; 3 శాతం (1967) 97-00; (1968) 47-00; (1969) 96-50; (1971) 96-25.

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968) 97-00.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ విద్యుచ్ఛక్తి బాండ్లు:- 4 1/4 శాతం (1970) 92-00. 4/3/4 శాతం (1975) [illegible]

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం 900-00.

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:-

నిజామ్‌సుగర్ 5 శాతం 18-75; నిజామ్‌సుగర్ 4 శాతం 15-00; సిర్పూర్ పేపర్ 6 శాతం 82-75; సిర్‌సిల్క్ 6 శాతం 125-00! వజీర్ సుల్తాన్ 7 శాతం 89-75; పన్నమ్ సిమెంట్ 9.8 శాతం 100-00; ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00; సూర్యలక్ష్మి వాటర్ 5.5 శాతం 10-00, వెస్టర్న్ టెక్‌స్టైల్స్ 9.5 శాతం 100-00; ఆంధ్రాఫౌండ్రి 9.8 శాతం 75-00;

రైల్వేలు:- ఎన్.ఎస్ రైల్వే 5 శాతం 210-00, ఎన్.సి.సి. 6 శాతం 220-00.

యూనిట్ రేటు

బొంబాయి జూన్ 18

రేపటి రోజున (19వ తేదీ) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు.

అమ్మకపుధర 10-60.

తిరిగి కొనుగోలుధర 10-10.

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు, జూన్ 18

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో నిన్నటి మందకొడి ధోరణి నేడు కూడా కొనసాగింది. వ్యాపారం టెక్‌స్టైల్స్ జాబితాలోని ఒక కంపెనీ వాటాలకు, మిశ్రమజాబితాలో రెండు కంపెనీల వాటాలకు పరిమితమైంది.

మగర్స్ ప్లాంటేషన్స్ వాటాలు నిర్లక్ష్యం చేయబడినాయి.

టెక్‌స్టైల్స్‌లో సౌత్ ఇండియా మిల్స్‌కోసే వాటాలధర 15 పైసలు తగ్గి చేతులుమారాయి.

మిశ్రమజాబితాలో అల్యూమినియం ఇండస్ట్రీస్ వాటాల ధర 2 పైసలు మాత్రం పెరిగగా అశోక్ లీల్యాండ్స్ వాటాలలో స్వల్పంగా ముగింపు ధరల స్థాయిలోనే వ్యాపారాలు జరిగాయి.

ముగింపుధరలు (జూన్ 18)

వాయిదాజాబితా:-

దక్కన్ సుగర్ 9-80. బ్లూమౌంటెన్ 2-07 కొచిన్ మలబార్ 5-45 కవ్వాలిడెకాఫీ 25-40. బాక్టర్ లాన్‌వ్యాలీ 2-94 పెరియకరమలై 3-46, అడ్మి 124-50 మదురై 32-00 సౌత్ ఇండియా మిల్స్ 116-50 తిరువాన్కూర్ రేయాన్స్ 18-65 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 18-12, వాల్టియాసిమెంట్ 18-40 ఇండియా సిమెంట్ 4-87 మెట్టూరు కెమికల్ 13-80 అశోక్ లీల్యాండ్ 6-00.

నగదు జాబితా

సెక్యూరిటీలు:- భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1966) 99-50 4 1/2 శాతం (1966) 99-90, మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 98-25 (1972) 91-90 4 1/2 శాతం (1974) 92-12.

బ్యాంకులు:-ఇండియన్ బ్యాంకు 151-50 ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, 137-00 పంజాబ్ నేషనల్ బ్యాంకు 20-12.

సుగర్స్:- ఆంధ్రా 11-65 కాసేడి 90-00 ఇ.ఐ.డి. 32-35, కె. సి. పి. 22-30, మైసూరు 17-87.

రబ్బర్స్:- కైలాన్ 3-95, మలంకరా 16-75, నాగరికి 24-25, వైకుండం 35-40.

టీ:- దేవషోలా 30-25, హైరె బూరియా 12-80, హైల్యాండ్ 16-12 వాన్‌టుఖ్ 22-10, పార్క్‌సైడ్ 28-62, పేర్‌మేడ్ 22-25, యునైటెడ్ నీలగిరి 21-37.

కాఫీ:- కాఫీల్యాండ్స్ 17-40, రాజేంద్ర 12-00

టెక్‌స్టైల్స్:- బెంగుళూరువుల్స్ 271-40, బకింగ్‌హామ్ 250-00, కోయంబత్తూరుకాటన్ 156-40, కోయంబత్తూరు వస్త్రోనిర్ 210-00 ధనలక్ష్మి 170-00, మెట్టూరు 203-00 ప్రీమియర్ 264-00, రాజలక్ష్మి 86 00, వాసంత 212-00, వెంకటేశ 184-00,

సిమెంట్స్:- ఒరిస్సా 10-75.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 4-80, తిరువాన్కూరు కెమిక్స్ 18-75.

ట్రాన్స్పోర్ట్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 168-00.

మిశ్రమజాబితా:- బిన్నీ 270-00, కార్బొరండమ్ 176-00, మద్రాసు రబ్బర్ 7-60 స్కాట్ కన్సెంజరి 2-67, ట్యూబ్ ఇండియా 109-50, టెక్‌స్టూల్స్ 114-00, యునైటెడ్ కెమికల్స్ 19-90, వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 188-50.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, జూన్ 18

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో సీల్స్, సిండియాన్టిమ్ కంపెనీల వాటాలలో బేరాలు జరిగాయి.

టెక్స్‌టైల్స్‌లో కాశాఆర్జెంటీనా వాటాల ధర ప్రారంభంలో మెరుగుగా నేతకాగా పెరుగుదల స్వల్పంగానేఉంది, ఇండియన్ బరన్స్ వాటాలధర 10 పైసలు [illegible]

టెక్‌స్టైల్స్‌లో సెంచరీమిల్స్, బొంబాయి డైయింగ్స్ వాటాలధరలు తగ్గుదల చూపగా కోహినూర్స్, స్టాండర్డ్ మిల్స్ వాటాలధరలు నిలకడగా ఉన్నాయి

మిశ్రమజాబితాలో సిండియాన్టిమ్ వాటాలధర దృఢంగాసాగి పెరుగుదల చూపగా, నేషనల్ రేయాన్స్, ఇండియన్ డైస్టఫ్, కాశా లోకో వాటాలధరలు స్వల్పంగా పెరిగాయి.

ముగింపు ధరలు జూన్ 18

స్టీల్స్:- కాశా ఆర్జెంటీనా 154-75. ఇండియన్ బరన్ 25-65

టెక్‌స్టైల్స్:- బొంబాయి డైయింగ్ 55-30, సెంట్రల్ ఇండియా 79 00, సెంచరీ 536 00. ఇండియా యునైటెడ్ ఆర్జెంటీనా 15-20 ఇండియా యునైటెడ్ డిఫర్డ్ 1 80, కోహినూర్ 294 00 స్టాండర్డ్ 416 00, స్వదేశీ 245-00.

మిశ్రమజాబితా:- అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 147-50 బేలాపూర్ సుగర్ 187-50, బొంబాయి బరన్ పాతది 47-20, బొంబాయి పైపోల్ 1-84, ఇండియన్ కాపర్ 2-96, నేషనల్ రేయాన్స్ 894-50 హిందుస్థాన్ మోటార్స్ 16-40. ప్రీమియర్ ఆటో 82-20, ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 181-50, ఇండియా 14-64 కాశాఆర్జెంటీనా 19-09 కాశాలోకో మోటివ్ 284-00. వోల్టాస్ 288-50. ముకుంద్ బరన్ 16-00, ఖటావ్ 154-00, కాశామిల్స్ 47-00, ఒరిస్సా సిమెంట్ 10-84 శివరాజ్‌పూర్ 16-00, కాశా ఆయిల్స్ 47-50, లాల్‌చంద్ నగర్ 155-50, విక్‌కో 200-50

సెక్యూరిటీలు:-3 శాతం నాన్ పెర్మిసిబుల్ 54-50.

సూనెగింజల మార్కెట్

హైదరాబాద్ జూన్ 18

నేడు బొంబాయి సూనెగింజల మార్కెట్‌లో వ్యాపారం దృఢంగా వుంది. మొత్తంమీద అమ్ముడాలలో 8 వేల బ్యాలెటీ వ్యాపారం జరిగి దోరణి నిలకడగా ఉంది.

అముదాలు (సెప్టెంబరు) ప్రారంభధర 81-05 ముగింపుధర 81-35 (జూన్) 85-10

వేరుసెనగ రెడి 61-00 వేరుసెనగ సూనె రెడి 24-35.

అవిసెలు (జూన్) 104-35 (సెప్టెంబరు) 100-30

హైదరాబాద్ జూన్ 18

రెడి ధరలు:-

అముదాలు 82-50 అముదం 17-00, వేరుసెనగ 106-00 వేరుసెనగ సూనె 24-00 వేరుసెనగ కేకు 35-00

పత్తి మార్కెట్ సమీక్ష

బొంబాయి జూన్ 18

నేడు బొంబాయి ప్రత్తి బాయిదా మార్కెట్‌లో వ్యాపారం నిరుత్సాహంగా సాగింది. మొత్తంమీద ఆముదాలలో 8 వేల బ్యాలెటీ వ్యాపారం జరిగి దోరణి నిలకడగా ఉంది.

అముదాలు (సెప్టెంబరు)	81-05
ముగింపుధర	81-35
(జూన్)	85-10
వేరుసెనగ రెడి	61-00
వేరుసెనగ సూనె రెడి	24-35.
అవిసెలు (జూన్)	104-35
(సెప్టెంబరు)	100-30

హైదరాబాద్ జూన్ 18

రెడి ధరలు:-

అముదాలు	82-50
అముదం	17-00,
వేరుసెనగ	106-00
వేరుసెనగ సూనె	24-00
వేరుసెనగ కేకు	35-00

పత్తి మార్కెట్ సమీక్ష

బొంబాయి జూన్ 18

నేడు బొంబాయి ప్రత్తి బాయిదా మార్కెట్‌లో వ్యాపారం నిరుత్సాహంగా సాగింది. మొత్తంమీద ఆముదాలలో 8 వేల బ్యాలెటీ వ్యాపారం జరిగి దోరణి నిలకడగా ఉంది.

అముదాలు (సెప్టెంబరు)	81-05
ముగింపుధర	81-35
(జూన్)	85-10
వేరుసెనగ రెడి	61-00
వేరుసెనగ సూనె రెడి	24-35.
అవిసెలు (జూన్)	104-35
(సెప్టెంబరు)	100-30

హైదరాబాద్ జూన్ 18

రెడి ధరలు:-

అముదాలు	82-50
అముదం	17-00,
వేరుసెనగ	106-00
వేరుసెనగ సూనె	24-00
వేరుసెనగ కేకు	35-00

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

ఫోన్: 41255

100 కి.మీ. గ్రాముల తూకం

శుక్రవారం, 18-6-1965

తెల్ల జొన్నలు	69-00	72-00
పసుపు జొన్నలు		
పచ్చ జొన్నలు	60-00	64-00
పసుపు	85-00	117-00
కందులు	88-00	91-00
ఎర్రకందులు	70-00	74-00
పెసలు	76-00	85-00
మినుములు	58-00	67-00
శనగలు	107-00	109-00
ఉలవలు	56-00	58-00
వెల్లంగి	80-00	48-00
మిర్చి	150-00	202-00
చింతపండు	150-00	185-00
ఉల్లిగడ్డ	11-00	16-00
గోధుమలు	112---	125-00
ఎర్రగోధుమలు	90-00	95-00
మక్కగోధుమలు	101-00	
కుసుమలు	74-00	75-00
నువ్వులు	140-00	185-00
యిలాతిపలుకు	92-00	111-00
పెబస్తా	140-00	—
ఆముదాలు	77-00	81-00
ప్రత్తిగింజలు	52-00	58-00
పెద్దకందిపప్పు	115-00	117-00
చిన్నకందిపప్పు	97-00	100-00
మినప పప్పు	84-00	87-00
పెసరపప్పు	110-00	116-00
పెసగపప్పు	128-00	180-00
సిరిసెనగపప్పు	110-00	111-00
ధనియాలుకొత్తవి	165-00	175-00
యిలాతిశాయ	95-00	98-00
సూనె (10 కి.లోలు)	—	—

బొంబాయి మార్కెటు

శుక్రవారం. 18 6-65

పెండ రెడి	298-00
పుదీన	95-00
పాదరసం	45-00
కర్పూరం	29-00
రాగి	920-00
సీసం	495-00
తగరం	805-00
తుత్తునాగం	470-00
కొబ్బరి నూనె	43-25
గురియాలు	212-00
నవంగాలు	850-00

సూనెగింజలు రెడి

వేరుసెనగ పెద్దవి	61-00
నిజాం	62-00
కోరమాండల్ రెడి	64-50
అవిసె పెద్దవి	52-25
అవిసె చిన్నవి	51-00
ఆముదాలు పెద్దవి	40-25
ఆముదాలు (మద్రాస్)	41-50
వేరుసెనగ [illegible]	24-85
అవిసె సూనె	20-50
ఆముదము (మొదటి)	19-00
ఆముదము (రెండు)	18-90

హైదరాబాద్‌లోని ఆర్మీ మెడికల్ కోర్ సెంటర్ అభ్యర్థులు విద్యోలువిద్యాసాల సందర్శనంలో ఎయిర్ వైస్‌మార్షల్ వి.ఆర్. దాస్లే వందన స్వీకారం చేసిన దృశ్యం.

తిరుపతి కొండపైని ఆలయంలోకి చొక్కాలతో వెళ్లరాదని నియమం

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, జూన్ 18

తిరుపతికొండపైని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోకి వెళ్ళే యాత్రికులు చొక్కాలు విప్పాలని దేవస్థానం వారు ఒక నియమం పెట్టారు.

ఇటీవల కాలం తిరుపతి వెళ్ళినప్పుడు దేవస్థానం ట్రస్టీ బోర్డు అధ్యక్షుడు ఈ మాచన రఘునాథ్ తానుసూచనను ఆమోదించడమేగాక దేవాలయంలోకి వెళ్ళేటప్పుడు చొక్కాలువిప్పి మరీవెళ్ళాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ పత్రికా గోష్ఠిలో తెలియజేసారు.

దేవాలయంలోకి వెళ్ళే భక్తులు చొక్కాలులేకుండా వెళ్ళాలనే నియమం పెట్టడంవల్ల విలాసార్థం కొందరు వెళ్ళే వారి సంఖ్య తగ్గుతుందని ఆశిస్తున్నట్టు కూడా బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

కేరళ రాష్ట్రంలోని దేవాలయాలలో చాలా కాలంగా ఈ పద్ధతిని పాటిస్తున్నారు. ఇటీవలనే మదురై మీనాక్షి దేవాలయంలో కూడా దీనిని ప్రవేశపెట్టారు.

కొండమీదికి వచ్చే యాత్రికులెవరికి మూడు రోజులకంటె ఎక్కువ కాలం నివాసవసతి పొందకూడదని కల్పించరాదని కూడా తిరుపతి దేవస్థానం బోర్డు నిశ్చయించింది. కొండపై నివాస వసతి పొందడం తక్కువకావడం మూలాన నిర్ణయం గైకొనవలసివచ్చినదని ముఖ్యమంత్రి వివరించారు.

మాజీసివిల్ ఉద్యోగుల సేవల వినియోగం

రాష్ట్రప్రభుత్వానికి పెన్షనర్లసంఘ అధ్యక్షునివిజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18

జీవితాంతపర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయిన కారణాన పెన్షనర్లకు ఇస్తున్న ఉపకారవేతనాన్ని ఇతోధికంగా పెంచాలని దానితోసమాన మొత్తాన్ని కరువుభత్యంగా యివ్వవలసిందని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పెన్షనర్ల అధ్యక్షుడు శ్రీ మీర్ అహ్మద్ అమీర్ అలీఖాన్ రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ మీర్ అలీఖాన్ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను వివరించారు. అనుభవజ్ఞులైన మాజీ సివిల్ ఉద్యోగుల సేవలను వినియోగించుకొనవానికి వారిని ఆయా సలహాసంఘాలలో చేర్చుకొనవలసిందని ఆయన ప్రభుత్వానికి చూచిస్తూ దీని నిమిత్తం వారికి ఎట్టి తీరు మానం ఇవ్వకుండా లేదన్నారు. ప్రతిభాతంతులైన పెన్షనర్ శక్తిసామర్థ్యాలు వృథాకాకుండా చూడవలసిందని ఆయన ప్రభుత్వాన్ని కోరారు పదవీ విరమణచేసిన వెంటనే పెన్షన్ చెల్లింపు ఉత్తర్వు ప్రతి పెన్షనర్‌కు అందజేసి అవసరమైన వివరాలు చేరువలసిందని శ్రీ మీర్ మహ్మద్ అమీర్ అలీఖాన్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ సందర్భంలో ఆయన నికింద రాబాదులో పెద్దన్నులెలిచే కార్యాలయం మూసివేయడంవల్ల వందలాది పెన్షనర్లు పెక్కు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెన్షనర్లకు పెన్షన్ చెల్లింపు ఉత్తర్వులు పంపడంలో ఆలస్యం జరుగుతుందనుకు ఆయన విచారాన్ని వెల్లడించారు.

వృద్ధాప్యపు పెన్షన్ల పథకంక్రింద ప్రభుత్వం ఏ ఆధారంలేని పదోవృద్ధులకు నెలకు 25 రూపాయల చొప్పున జంటనగరాలలో నివసిస్తున్న వృద్ధులకు ఇస్తున్నదని, జిల్లా ముఖ్యపట్టణాలలో నివసిస్తున్న వారికి నెలకు 20ల చొప్పున, గ్రామీణ ప్రాంతాలవారికి నెలకు 15 రూపాయల చొప్పున ఇస్తున్నట్టు పెన్షనర్లసంఘ అధ్యక్షులు పేర్కొన్నారు. స్వల్ప ఆదాయవర్గానికి చెందిన పెన్షనర్లకు నెలకు 45 రూపాయల చొప్పున పెన్షన్ ఇవ్వవలసిందని పెన్షనర్లసంఘం ప్రభుత్వాన్ని కోరిందని ఇది చిలుకాపోతే నెలకు వారికి కనీసం 25 రూపాయలైనా జమజూరు చేయవలసిందన్న సూచన చేసిందని ఆయన తెలిపారు.

మీర్ అహ్మద్ అలీఖాన్ జరిపిన పత్రికా ప్రతినిధుల సమావేశానికి శ్రీ రాయప్పర్కుల్‌రాయ్ కూడా హాజరైనారు

మున్సిపల్ స్థలాలను కౌలుకు ఇవ్వడానికి పిలిచిన టెండర్ల రద్దు

కార్పొరేషన్ కమిషనర్ కు ప్రకటన వ్యాపార సంస్థల విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 18

అడ్వర్ టైజ్‌మెంటు బోర్డులుమొదలైనవాటి ప్రదర్శన నిమిత్తం వినియోగించు మునిసిపల్ స్థలాలను కౌలుకు ఇచ్చే ఉద్దేశ్యంతో నగరమునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ టెండర్లను ఆహ్వానిస్తూ ఈనెల 8వ తేదీ స్థానిక దినపత్రికలో ఒక ప్రకటన చేసారు.

ఈ ప్రకటనను పురస్కరించుకొని ఈ క్రింది ప్రకటన వ్యాపార సంస్థల ప్రతినిధులు నగర కార్పొరేషన్ కమిషనర్‌కు ఏడు అంశాలతో కూడిన ఒక మెమొరాండాన్ని అందజేశారు.

మెమొరాండంపై సంతకాలు చేసిన సంస్థల ప్రతినిధులు శ్రీ యిమతులు మజీద్ హుస్సేన్ (పాకా అండ్ కో) అబ్దుల్ రుబ్ (ఇజారా పబ్లిసిటీ) డి.ఎల్. అగర్వాల్ (అసోసియేటెడ్) అడ్వర్ టైజర్స్) గంగారామ్ (హైదరాబాద్ పబ్లిసిటీ) మోతీలాల్ (మార్గో పబ్లిసిటీ) అమృత్‌రావు సాయిబాబా సినీ అడ్వర్ టైజర్స్) ఈ ఆరు సంస్థల ప్రతినిధులు తాము కార్యాచరణసమితి సభ్యులుగా మెమొరాండంలో పేర్కొన్నారు

చాలా కాలంగా తాము కార్పొరేషన్‌కు ఏటేటా లుగావుండి వ్యాపారం చేసున్నట్టు వారు మెమొరాండం కార్పొరేషన్ కమిషనర్ దృష్టికితెస్తూ వ్యాపారరీత్యా తాము చేస్తున్నదేమిటి వివరిస్తూ ఈ సందర్భంలో జారీచేట్టు జీవులతో పబ్లిక్ పాయిలు ఏర్పాటుచేసి వాటినిర్వహణకు సాంకేతిక నిపుణులు ఇతరపనులు చేసే వారిని నియమించిట్టు పేర్కొన్నారు ఇంతేకాక ఆఫీసులు పర్యవేక్షక సిబ్బందికూడ తమక్రింద పని చేస్తున్నట్టు ప్రకటన వ్యాపార సంస్థల ప్రతినిధులు తెలియచేసారు.

టెండరుపిలిచే ప్రతిపాదనను ఉపసంహరించి ప్రస్తుతం అమలులో వున్న ఏర్పాటు వచ్చేమార్చి 31వ తేదీవరకు కొనసాగేటట్టు చూడవలసిందని ప్రకటన వ్యాపారసంస్థల ప్రతినిధులు కార్పొరేషన్ కమిషనర్‌ను కోరారు ఈ అంశంపై ఉత్తర ప్రత్యుత్తరాలు జరపతలచుకొంటే శ్రీ దావర్ హుస్సేన్ ఖాజీకేర్ ఆఫ్ సాకా అండ్ కో 203 చిరాగ్ అలీవీధి హైదరాబాద్-1 చిరునామాకు వ్రాయవలసిందని వారు సూచించారు.

అవినీతికి పాల్పడిన ఉద్యోగి నిర్బంధంగా పదవీ విరమణ

న్యూఢిల్లీ జూన్ 18

కలకత్తాలోని ఇనుము, ఉక్కుకంట్రోలర్ కార్యాలయంలో ఇనుము, ఉక్కు సహాయ కంట్రోలర్‌గా పనిచేసిన శ్రీ బి. తివారీని అవినీతికి పాల్పడిన కారణాన 1965 ఏప్రిల్ 1వ తేదీమొదలు ఉద్యోగం నుండి నిర్బంధంగా విరమించి వెయ్యడం జరిగింది దర్యాప్తు జరిగిన పలితంగా అయన చేసిన రెండు నేరాలు ఋజువు అయ్యాయి. వడ్డీ వ్యాపారం చేసే ఒక సంస్థతో ఆయనకు సంబంధం ఉన్నదనీ, కొన్ని జీవిత బీమా పథకాలకు సంబంధించి ప్రీమియం మొత్తాలు చెల్లించి విషయమైనాయి అధికారులకు తెలియచెప్పలేదనీ తమ్మంలంగా అయన కేంద్ర సివిల్ సర్వీసు నిబంధనావళి (1955)లోని కొన్ని నియమనిబంధనలను ఉల్లంఘించడంజరిగిందనీ జాతీయపై చేరారోపణ జరిగింది. 1963 లోనే కాళ్ళ ద్వారా దర్యాప్తు ప్రారంభమయింది

వర్తకునికి జరిమానా

హైదరాబాద్, జూన్ 18

గుంటూరుజిల్లా, మంగళగిరి గ్రామానికి వర్తకుడు ఒకరు తప్పుడు కొలతలు వాడినందుకుగాను గుంటూరులోని కొలతలు తూకాల ఇన్‌స్పెక్టరు నేరం మోపుడేయగా గుంటూరు మునిసిఫ్ మేజిస్ట్రేటు నేరం విచారణ జరిపి ఆ వర్తకునికి 20 రూపాయల జరిమానా విధించారు.

శ్రీ శాస్త్రి సూచనలు

(1వ పేజీ తరువాయి)

సంఘాన్ని ఏర్పాటు చేసారు ఆ సంఘం పరిపూర్ణంగా ప్రారంభించింది.

గతశాస్త్రి జరిగిన రహస్య సమావేశంలో ప్రసంగిస్తూ, ఈ కార్యక్రమానికి సంబంధించిన మౌలికమైన సూచనలను ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చేశారని ఈ పథకవర్గాల వారు అన్నారు.

ఉత్తర వియత్నామ్‌పై బాంబులు వేయడానికి స్వస్తి చెప్పడం, ఇరు పక్షాలూ పోరాటం విరమించడంముందు గెలుచవలసిన తర్వ అని శ్రీ శాస్త్రి అన్నారు.

వియత్నామ్ నుండి విదేశాల సైన్యాలను ఉపసంహరించు కోవాలి అనియా. ఆఫ్రికా రాజ్యాల సమష్టి బలాన్ని వాటిపాలే ఏర్పాటు చేయవలసి 1964లో కైరోలో జరిగిన పథకమాదిరిగానే అన్ని పక్షాలతో సమావేశాన్ని ఏర్పాటుచేసి మొత్తం ఇండోచైనా సమస్యపై చర్చ జరిగేట్టు చూడాలి.

ఇది ఇలా ఉండగా, దక్షిణ వియత్నామ్ నుండి ఆస్ట్రేలియా తన సేనలను ఉపసంహరించుకోవాలని, కామన్ వెల్త్ సేనలనుంచే సంకల్పాన్ని న్యూజిలాండ్ విరమించుకొనాలనీ మహా అధ్యక్షుడు ఎన్ కుర్మా విజ్ఞప్తిచేశారు.

శాంతిస్థాపన విషయంపై మాస్కో పెకింగ్‌ల వైఖరి తెలుసుకోవాలని కోరి ఉంది. ఆఫ్రికా సమస్యలపై కామన్ వెల్త్ సభ తర్వ ప్రారంభించింది.

బహిరంగ ప్రకటన

దన్ రెడ్డి కుమారుడైన శ్రీ లొట్టా కాశిరెడ్డి తనకు సంబంధించి హైదరాబాద్ జిల్లా ఇబ్రహీంపట్నం, చిన్న షాపూర్ వందు యస్. నెం. 15లో మన్నుతురంటి యు. 15-19 గుంటల విస్తీర్ణంగల వ్యవసాయభూమిని జాక్ యూత్ అయిన శ్రీ జి. వి. నరసింహారావుకు విక్రయించు నుద్దేశ్యముతో ఒక అగ్రిమెంటు వ్రాసి ఇచ్చినదనీ, పై ప్రస్తావించబడిన అమ్మకంగురించి వ్యక్తులు కెవరికైనా ఏవైనా అభ్యంతరములున్న యెడల, వారు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీనుండి పారంరోజులోగా మాకు తెలియపర్చ వలయును. అతరువాత ఏవిధమైన అభ్యంతరములు పరిశీలించబడవు మరియు కాశీరెడ్డి అధికారములు పరుగుకున్నట్లుగా భావించబడును.

పి సీతారామరావు
అడ్వకేటు
3-4-526/1 కోఠీ
హైదరాబాద్.

వర్తకునికి జరిమానా

హైదరాబాద్, జూన్ 18

గుంటూరుజిల్లా, మంగళగిరి గ్రామానికి వర్తకుడు ఒకరు తప్పుడు కొలతలు వాడినందుకుగాను గుంటూరులోని కొలతలు తూకాల ఇన్‌స్పెక్టరు నేరం మోపుడేయగా గుంటూరు మునిసిఫ్ మేజిస్ట్రేటు నేరం విచారణ జరిపి ఆ వర్తకునికి 20 రూపాయల జరిమానా విధించారు.

లఘు పరిశ్రమల కోసం ముడిపదార్థాల దిగుమతిని పెంచే ప్రసక్తిలేదు

కేంద్రమంత్రి శ్రీ టి.ఎన్. సింగ్ స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18

లఘుపరిశ్రమలకుగాను ముడి సరుకులను మరింతగా దిగుమతి చేసుకునే పనే లేదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి.ఎన్. సింగ్ నేడు స్పష్టం చేసారు

దిగుమతి చేసుకుంటున్న ముడి పదార్థాలను ఆధారం చేసుకుని లఘుపరిశ్రమలను విస్తరించవలసిరాదని శ్రీ సింగ్ హెచ్చరించారు.

"లేక్ వ్యూ" గెస్ట్ హౌస్‌లో ఉత్పత్తిదారుల సంఘం రాష్ట్రీయబోర్డు ప్రతినిధుల వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య వత్తులు తోడరైన సమావేశంలో శ్రీ సింగ్ పైవిధంగా అన్నారు

లఘుపరిశ్రమల రంగానికి దిగుమతి చేసుకునే ముడి పదార్థాలను ఇతోధికంగా కేటాయించాలని సూచన ఆయన తోసిపుచ్చేసారు. ముడిపదార్థాల దిగుమతిలో మరికొంతకోత ఉండే అవకాశం ఉన్నదని ఆయన సూచన ప్రాయంగా తెలియజేసారు

రాష్ట్రంలో లఘుపరిశ్రమల రంగానికి దుక్కి ఇనుము కేటాయించే విషయమై ఏదైనా సహాయం చేయడానికి ప్రయత్నించగలనని శ్రీ సింగ్ రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీ ప్రకాశ్ రెడ్డి ప్రభృతులనుద్దేశించి వివరించారు

మన దేశంలో పరిశ్రమలను నెలకొల్పుకోవడానికిగాను విదేశీయుల సహాయ సహకారాలను పొందాలన్న ధోరణిని శ్రీ సింగ్ ఖండించారు

జవుళి పరిశ్రమకు కావలసిన యంత్ర సామగ్రిని మన దేశంలోనే ఉత్పత్తి చేసున్నప్పటికీ కొందరు వర్తకులు విదేశాల నుండి దిగుమతి చేసుకోవాలని కోరుతుండటాన్ని ఆయన విమర్శించారు

ప్రభుత్వ రంగానికి చెందిన ప్రాజెక్టులు పనేలి ఎక్కడెక్కడ నలకొల్పాలనే విషయంలో పరిశీలన మంత్రి బాబూ జోక్యం చేసుకోవడం మొదలు పెడితే ఇతరులు కూడా అలాగే ప్రయత్నించవచ్చునని, దీనికి అంతుఉండదని శ్రీ సింగ్ వివరించారు. సాంకేతిక అవకాశాలు నిపుణుల సలహాలను బట్టి నిర్ణయాలు గైకొనవలసి ఉంటుందని ఆయన అన్నారు

కొత్త కర్మాగారాలను నెలకొల్పడం కంటె ఇప్పుడున్నవాటిని అభివృద్ధిపరచడం తేలిక గనుక ఉన్నవాటి విస్తరణకే ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన వివరం చేశారు

పరిశ్రమలకు వినియోగించే ముడి పదార్థాల విషయంలో ప్రత్యామ్నాయ మార్గాలను గురించి పరిశోధనలు జరపడానికిగాను సాంకేతిక నిపుణులతో కూడిన ఒక కమిటీ నియమించవలసినట్టు శ్రీ సింగ్ చెప్పడించారు. ప్రత్యామ్నాయ మార్గాలు అవలంభించడం గురించి పారిశ్రామికులకు తెలియజెప్పడానికిగాను ఎ.

నిత్య క్షామప్రాంతాలను సుభిక్షం చేయడానికి బృహత్ పథకం

మూడవప్రణాళికా కాలంలోనే అమలుకు చర్యలు

గైకొనాలని రాష్ట్రప్రభుత్వ సంకల్పం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18

ఆంధ్రప్రదేశ్‌లోని నిత్యక్షామప్రాంతాలను సుభిక్షం చేయడానికి ఉద్దేశించిన బృహత్ పథకం అమలుకుగాను మూడవ ప్రణాళికా కాలంలోనే ప్రాథమిక చర్యలను గైకొనడం జరుగుతుంది.

రాష్ట్ర నాలుగవ ప్రణాళిక ముసాయిదాలో క్షామప్రాంతాల పరిస్థితి తీరుగుదలకుగాను 25కోట్ల రూపాయలు కేటాయించారు.

ప్లానింగ్, పబ్లిక్ వర్క్సు, స్థానికస్వపరిపాలన శాఖల అధికారులు నేటి ఉదయం సెక్రటారియేట్‌లో సమావేశమై క్షామ ప్రాంతాలలో అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలను తప్పకుండా అమలు జరపాలనే విషయాన్ని చర్చించారు. భూగర్భ శాస్త్ర ఆంధ్రశాఖ ప్రతినిధులు కూడా సమావేశానికి హాజరైనారు.

కరువు ప్రాంతాలలో భూగర్భ జలవనరులు, బావులు, చెరువులవంటి నీటి నిల్వశాస్త్రాలను పద్ధతిగా ఉపయోగం చేయడం అవసరమని భావించి, వినియోగ మార్గాలను గురించి సమావేశంలో అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు. బావులు, చెరువుల వంటి జలవనరులను గురించి పర్యవేక్షణ జరపడానికి తగిన నిబంధనలు వెయ్యవలసిందిగా సమావేశం భూగర్భ పరిశోధనల శాఖకు విజ్ఞప్తి చేసింది.

మనరాష్ట్రంలోని పదకొండు జిల్లాలలోగల 44 తాలూకాలలోగల క్షామం ఉన్నదని సమావేశంలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్రాలలోని 97,760 చదరపుమైళ్ళ ప్రాంతంలో క్షామం ఉన్నదని కొంతకాలం క్రితం కేంద్రప్రభుత్వం జరిపిన సర్వేవల్ల వెల్లడైనది. ఈ ప్రాంతాలలో 227 లక్షల మంది ప్రజలు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో క్షామపీడిత ప్రాంతాల విస్తీర్ణం 69,690 చదరపుమైళ్లు ప్రాంతాలలో నివసిస్తున్న జనాభా 149 లక్షలమంది. అంటే దక్షిణాదిన క్షామప్రాంతాలలో నూటికి 60 వంతుల విస్తీర్ణం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నది. క్షామపీడిత ప్రజలలో 70శాతం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నారు.

బ్లాకులవారీగా అమలు

ప్రత్యేక పథకాన్ని బ్లాకులవారీగా అమలు జరపాలని ప్రభుత్వం యోచిస్తున్నది. కరువుప్రాంతాలను (1) కరువు ప్రాంతాలు, (2) తీవ్ర కరువు ప్రాంతాలు, (3) అతితీవ్ర కరువుప్రాంతాలుగా విభజిస్తారు.

ఆయాప్రాంతాలనుబట్టి ప్రజల ఆర్థిక స్థితిని మెరుగు పరచడానికి కార్యక్రమాలను ప్రారంభిస్తారు.

ఇరిగేషన్ బావులు, విద్యుచ్ఛక్తి సౌకర్యం వీల్పాటు గ్రామీణ విద్యుదీకరణ, పంపుసెట్ల పరఫరా, మైనర్, మీడియం ఇరిగేషన్ వసతులు మొదలైన కార్యక్రమాలకు ప్రాధాన్యం లభిస్తుంది.

సహకార సంఘాల ద్వారా భూసార గణన కార్యక్రమాలు, కోళ్ళ పెంపకం, గొర్రెల పోషణ మొదలైన కార్యక్రమాలకు ప్రత్యేక ప్రణాళిక క్రిందకు తీసుకు వస్తున్నారు. ఎరువులు కొనడానికి, వ్యవసాయ పరికరాలు కొనడానికి గాను తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తారు.

ముందుగా బాయల సీమలో ఒక జిల్లాను తెలంగాణాలో మరో జిల్లాను ఎంచుకని ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తారని తెలుస్తున్నది. ఈ రెండు జిల్లాలలో గడించిన అనుభవం దృష్ట్యా మిగతా ప్రాంతాల అభివృద్ధికి కార్యక్రమాలు అమలు జరుపుతారు.

శ్రీ శాస్త్రిపై బ్రిటిష్ తతంత్రవేత్తల ప్రభావం

లండన్, జూన్ 18 (పిటిఐ)

తనపై బ్రిటిష్ రాజకీయ వేత్త లెర్వరి ప్రభావం పడలేదని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నిన్న అన్నారు.

భారతీయ జర్నలిస్టుల సంఘం నిన్న మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విందు సమావేశంలో ఒక బ్రిటిష్ జర్నలిస్టుతో ఆయన పై విధంగా చెప్పారు. తన మీద ప్రభావితం చేసినవారు మహాత్మా గాంధీ, జవాహర్ లాల్ నెహ్రూలని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

తన ఆలోచనా విధానంపై కొందరు బ్రిటిష్ రచయితల బెర్ట్రండ్ రస్సెల్, హెరాల్డ్ లాస్కీ, జూలియన్ హక్స్లే ప్రభావం పడిందని, హెరాల్డ్ లాస్కీ రచనలు తనను కొంతవరకు అభ్యుదయవాదిగా మార్చాయని ప్రధాని శాస్త్రి చెప్పారు.

సింహళానికి అక్రమ వలస నిరోధం

సిలన్ వర్కర్స్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుని విజ్ఞప్తి

కొలంబో జూన్ 18 (పిటిఐ)

దక్షిణ భారతం నుండి సింహళానికి అక్రమంగా వలసవచ్చినవారిని కనిగొనడానికి కృషిచేయ, భారత అధికారులకు తోడ్పడవలసిందని సిలన్ వర్కర్స్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్.యం. సుబ్బయ్య తమిళ బాడు పౌరులకు నాయకులకు విజ్ఞప్తి చేశారు.

సిలన్ వర్కర్సు కాంగ్రెస్‌లో భారతదేశం నుండి వచ్చిన మూడు లక్షల తోట కార్మికులు సభ్యులుగా వున్నారు.

సింహళానికి ఇదేవిధంగా అక్రమ వలసలు కొనసాగితే ఇక్కడికి వారి పరిస్థితి జాలికరం కాగలదని ఆయన అన్నారు.

రామస్వామి నిర్ణయంపై సైగాన్ హర్షం

సైగాన్, జూన్ 18 (రాయిటర్)

ప్రధాని విల్సన్ దయతో వియత్నాం రామస్వామి శాంతిబృందం వియత్నామ్‌సమస్య పరిష్కారానికి కృషిచేయగలదన్న వార్తపట్ల దక్షిణవియత్నామ్ ప్రభుత్వ వర్గాలవారు హర్షం ప్రకటించారు. రామస్వామి వియత్నాన్ని సైగాన్ అభినందిస్తోందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు.

దక్షిణాఫ్రికాపై గట్టి చర్యలు అవసరం

జాతి విచక్షణ సమస్య పరిశీలన సమితి సంఘం సిఫార్సు

బహుజాతిసమితి, జూన్ 18 (రాయిటర్)

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విచక్షణా విధానానికి స్వస్తి చెప్పించడానికై కాలవిలంబన లేకుండా పటిష్ఠవంతమైన చర్యలు గైకొనాలని జాతివిచక్షణ సమస్యపై దర్యాప్తునకు సమితి జనరల్ అసెంబ్లీ నియమించిన ప్రత్యేక సంఘం సిఫార్సు చేసింది.

ఈ సంఘంలో 11 దేశాలకు ప్రాతినిధ్యం ఉంది.

ఈ సంఘం నిన్న ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానంలో, దక్షిణాఫ్రికా జాతి విచక్షణా విధానాన్ని కొనసాగిస్తున్నందుకు దక్షిణాఫ్రికాలో విశేషంగా వాణిజ్యం చేస్తున్న పశ్చిమ దేశాలదే బాధ్యత అని విమర్శించారు.

మత విద్వేషాలను ఇండియా రెచ్చకొడుతున్నదట

పాకిస్తాన్ ఆరోపణ

కరాచి జూన్ 18 (రాయిటర్).

ఇండియాలోకి తూర్పు పాకిస్తాన్ నుండి మైనారిటీల వలససమస్య పరిశీలనకు కమిషన్ ఏర్పాటు అనే "నాటకం" ద్వారా మతద్వేషాలను రెచ్చగొట్టడానికి ఇండియా యత్నిస్తున్నదని పాకిస్తాన్ ఆరోపించింది.

కమిషన్ ఏర్పాటుపట్ల పాకిస్తాన్ ఆక్షేపణ పత్రాన్ని ఢిల్లీలో తమ హైకమిషనర్ భారత ప్రభుత్వానికి అందచేసారని గత రాత్రి ఇక్కడ ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనలో తెలిపారు.

పాకిస్తాన్‌లో ఒక వర్గం ప్రజల పరిస్థితిపై దర్యాప్తుజరపడానికి ఇండియాకు హక్కు లేదని ఆక్షేపణ పత్రంలో పేర్కొన్నారు.

భువనేశ్వర్‌వద్ద దిగిన అమెరికా విమానం

విషయమై అనుమానం

బొంబాయి, జూన్ 18 (పిటిఐ)

గత మంగళవారం రాత్రి భువనేశ్వర్ సమీపంలో నిర్బంధంగా దిగిన అమెరికా విమానం ఆరోఅవలోంబాయి ప్రాంతం మీదుగా వెళ్ళినదని కాంటాక్రుజ్ విమానాశ్రయంలో లభించిన సమాచారంవల్ల తెలుస్తున్నది

ఈ విమానం ఆరోజు మధ్యాహ్నం 11-40 గంటలకు కరాచీ విమానాశ్రయంనుండి బయలు దేరినది. 12 గంటలు ప్రయాణం చేయడానికి చాలినంత ఇంధనం నిలువవున్నదని తన విమానం పాయలట్ర 7-40 గంటలకు కలకత్తా విమానాశ్రయంలో దేరుకుంటుందని ఈ విమానం పైలెట్ ఇ. వి. దేవిస్ తెలియజేశారు.

ఈ విమానం నుండి బొంబాయి విమానాశ్రయానికి అకురుసారిగా సమాచారం అందినది. సాయంత్రం 6 గంటలకు ఈ విమానం భువనేశ్వర్ సమీపంలోని తెప్పుగుడ ప్రాంతంలోకి ప్రవేశించిన తర్వాత, ఈ ప్రాంతంలోకి తమ విమానం ప్రవేశించినట్టు ఈ విమానం పైలట్ అటు బొంబాయి విమానాశ్రయానికిగానీ, ఇటు కలకత్తా విమానాశ్రయానికిగానీ తెలియజేయలేదని ఇక్కడ సేకరించబడిన సమాచారం ద్వారా వెల్లడయినది.

బొంబాయి విమానాశ్రయం అధికారులు యీ విషయం గ్రహించడంలో, తగు చర్యలు గైకొనడంలో చాలాలస్యం జరిగినది. రాత్రి 9.30 గంటలకు అంటే యీ విమానం కలకత్తా దేరుకోవలసిన సమయానికి 2 గంటల తర్వాత గానీ, ఈ విమానం భువనేశ్వర్ సమీపంలో దిగినదన్న సమాచారం బొంబాయి విమానాశ్రయానికి తెలియలేదు. ఈ విమానం గురించి బొంబాయి విమానాశ్రయానికి ఆకురు పొరగా సమాచారం అందిన సమయంనుండి విమానం భువనేశ్వర్ ప్రాంతంలో దిగినప్పటి వరకు మధ్య 3 గంటల కాలం ఈ విమానం ప్రాంతంలోఉన్నదో తెలియక పోవడాన్నిబట్టి ఇందులో ఏదో ఒక కుంభకోణం ఉన్నదని పౌరవిమానయానశాఖ ఉద్యోగులు సందేహిస్తున్నారు.

రాయలసీమ ముస్లిం మహాసభ తేదీమార్పు

నంద్యాల, జూన్ 18

రాయలసీమ ప్రాంతం జాతీయ ముస్లిం మహాసభ ఆహ్వానసంఘం కన్వీనర్ శ్రీ సి. వాసుదేవ సాహెబ్ గాజియులు తెలియచేస్తున్నారు:

18 6-65 తేదీ నేడు కడపలో పి.సి.సి. అధ్యక్షులు శ్రీ పి తిమ్మారెడ్డిని, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఆహ్వానించుటకు పోయినపుడు వారు జూలై 9 తేదీ రాయలసీమ జాతీయ ముస్లిం మైనారిటీ మహాసభలో పాల్గొనుటకు అంగీకరించినందు వల్ల సదరు మహాసభ జూన్ 20 తేదీ నుండి జూలై 9 తేదీకి మార్చడమైనది

కావున నాయకులు, ప్రతినిధులు మహాసభ తేదీలలో ఈ మార్పును గుర్తించి జూలై 9వ తేదీ సభలో పాల్గొని సభను జయప్రదమొనర్చవలెననియూ, యిదేవిజ్ఞప్తిగా భావించవలయునని కోరుచున్నాను.

దక్షిణ వియత్నామ్ ప్రధానిగా మార్షల్‌కీ

సైగాన్ జూన్ 28 (రాయిటర్)

ఎయిర్ మార్షల్ నుగుయెన్ కావోకిని ప్రధాన మంత్రిగా నియమించాలని దక్షిణ వియత్నామ్ నాయకుడు మేజర్ జనరల్ నుగుయెన్ వాన్ థియూ నిన్న నిశ్చయించారు. అమెరికా ప్రభుత్వం అభ్యంతరం చెబుతున్నప్పటికీ ఈ విషయంలో తొక్కడి రాదని మేజర్ జనరల్ థియూ నిశ్చయించారు.

మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే విషయమై మార్షల్‌కీ నిన్న వివిధరాజకీయ పక్షాలనాయకులను కలుసుకుని చర్చలు జరిపారు

మార్షల్‌కీ వయస్సు 35 సంవత్సరాలు ఇంత చిన్న వయస్సులో ఉన్న వ్యక్తికి పెద్దభారం అప్పగించడం శ్రేయస్కరం కాదని అమెరికా భావించింది

సైనికాధికారిని ప్రధాని పదవిలో నియమించడం బౌద్ధులకు కాథలిక్కులకుకూడా గిట్టడంలేదు.

రాష్ట్రాల శాంతి భద్రత వ్యవహారాలలో ప్రత్యేక దళం జోక్యంచేసుకోదు

కేంద్ర ఉపమంత్రి మిశ్రా వివరణ

కలకత్తా జూన్ 18 యు ఎస్.ఐ)

పరిహద్దుల రక్షణకుగాను నియమిస్తున్న ప్రత్యేక పోలీసు దళం వివిధ రాష్ట్రాల అంతరంగిక శాంతి భద్రతల వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం జరగదని కేంద్ర హోంశాఖ ఉపమంత్రి శ్రీ మిశ్రా నేడు ఇక్కడ వెల్లడించారు

ఏ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికి ఆ రాష్ట్ర పోలీసులే బాధ్యత వహిస్తారని, ప్రత్యేక పోలీసుదళానికి ఈ వ్యవహారాలతో సంబంధం ఉండదని శ్రీ మిశ్రా వివరించారు

పరిహద్దులో పోలీసు దళాల గస్తీ చర్యల సమన్వయాన్ని లక్ష్యంగా పెట్టుకుని మాత్రమే ప్రత్యేక పోలీసు దళం ఏర్పాటు జరుగుతున్నదని ఆయన చెప్పారు.

గుడివాడలో మంగిపూడి వెంకటశర్మ వర్ధంతి

గుడివాడ, జూన్ 18

పామర్రు భారతీసమితి ఆధ్వర్యాన ఇటీవల ఇక్కడ జరిగిన మంగిపూడి వెంకటశర్మ వర్ధంతిసభకు శ్రీ మూరపనేని వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు. శ్రీ మల్లంపల్లి రామలింగశాస్త్రి ప్రార్థన జేసారు. సభలో శ్రీయుతులు విన్నకోట మాధవరావు, సుందర శివరామయ్య, యల్లంరాజు విజయరామయ్య, నండూరి వెంకటాచార్యులు మంగిపూడి వెంకటశర్మగారి సాహితీసేవను ప్రస్తావించి ఆయన సేవాంతరతికి జోహార్లు అర్పించారు. సర్వశ్రీ కోడూరి శ్రీరాములు, చలపాని లక్ష్మీనారాయణ వర్మ తుమ్మలపల్లి శివరామారావు రామ శ్రీ శర్మగారిపై ప్రాసినవద్యాలను చదివారు. భారతీ సమితి కార్యదర్శి శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు వందనసమర్పణ చేసారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో చిన్నపత్రికల పాత్ర

గుంటూరు, జూన్ 18

పత్రికల ఉపయోగం, పౌరులకు వివిధ సమస్యల పరిష్కారానికి, అవి సరిఅయిన మార్గాలను సూచించినప్పుడే వ్యక్తం కాగలవనీ, ఈ నాడు చిన్న పత్రికలు, జిల్లా పత్రికల ఆవశ్యకత దేశానికెంతయినా గలదనీ, వానిని ప్రజలు పద్ధతిగా ఉపయోగం జేసికొనటం రిగినపుడు భారత దైనందిన జీవితాల్లో అవినవసాంఘిక పాత్ర వ్యక్తం కాగలదనీ జిల్లా సమాచార శాఖాధికారి శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తి పౌరవిజ్ఞాన క్లబ్ వారి పౌరవిజ్ఞాన సమాచార్ అనుపత్రికను ఆవిష్కరిస్తూ పేర్కొన్నారు.

కార్యదర్శి స్వాగత వచనాలు పలికారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ సి. వి. ఎస్ ధన్ రవి ఇన్డస్ట్రియల్ కాలేజి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పౌరవిజ్ఞాన క్లబ్ సభ్యులు తమ సాంస్కృతిక కార్యక్రమాలలో ఒక భాగంగా, పత్రికను నడపటం ముదావహం మన్నారు. ఉత్తమ ఆశయమైన ఉన్నతమైన దృక్పథంతో వ్రాసిన రచనలకే ఈ పత్రికలో అవకాశమివ్వాలనీ ఏ మాత్రం బాగున్నా కొత్త వారి రచనలను ప్రోత్సహించాలనీ అలాంటి వారిలో ఏ కొద్దిమందో భవిష్యత్తులో మహా కవులు కాగలరని ఆయన అన్నారు

శ్రీ వసమా పూర్ణ చంద్రరావు పత్రిక ఆశయాలను వివరించి అందరి ఆదరాభిమానాలతో తమ పత్రిక సముజ్జ్వల భవిష్యత్తునందుకొనగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం జేశారు. వందన సమర్పణతో సభ ముగిసింది.

జులైలో గవర్నర్ గుంటూరు జిల్లా పర్యటన

రాష్ట్ర గవర్నరు శ్రీ పట్టంభాగారు పిల్లి వచ్చేనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు గుంటూరుజిల్లాలో పర్యటించనున్నారు. అమరావతి మంగళగిరి నల్లపాడు గ్రామాలను సందర్శించగలరని ప్రస్తుత కార్యక్రమం వల్ల తెలుస్తున్నది. (క్ష. వి)

అమెరికా దాడిని ఎదుర్కోవడానికి చైనా సన్నాహాలు

వియత్కాంగ్ నాయకుడు వాన్ హ్యూ వెల్లడి

కైరో జూన్ 18 (పి.యస్.పి)

అమెరికా దాడిచేసే పక్షంలో ఆదాడిని ఎదుర్కోవడానికి చైనా సర్వసన్నాహాలు చేస్తున్నదని దక్షిణ వియత్నామ్ విమోచనోద్యమ సంఘటన నాయకుడు ఎన్‌గుయెన్ వాన్ హ్యూ నిన్న ఇక్కడ ప్రకటించాడు

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా దాడిచేసే పక్షంలో చైనా అమెరికాకు గట్టిగా బుద్ధి చెప్పగలదని అమెరికా దాడిజరిపే పక్షంలో ఈదాడిని ఎదుర్కోవడానికై చైనా చేస్తున్న సన్నాహాలు తాను స్వయంగా చూశానని ఆయన చెప్పారు

"ఆయుధాలను సరఫరా చేయమని వలంటీర్లను పంపమని మిత్రదేశాలను కోరేశాక్కు మాకు ఉన్నది. ఆతరుణాత విషయం పరిస్థితులమీద అమెరికా అనుసరించే వైఖరిమీద ఆధారపడి ఉన్నది" అని ఆయన అన్నారు.

ఉత్తర వియత్నామ్‌పై భారీ జెట్ యుద్ధ విమానాల దాడి

వాషింగ్టన్, జూన్ 18

అమెరికా నైమానిక దళానికిచెందిన బి-52రకం భారీ జెట్ విమానాలు 29 దక్షిణవియత్నామ్‌లోని ఒకకమ్యూనిస్టు కేంద్రంపై దాడి జరిపినట్టు ఇక్కడ ప్రకటించారు.

వియత్నామ్‌లో సంఘర్షణప్రారంభమైన పిదప భారీ జెట్ విమానాలను అమెరికా యుద్ధ రంగానికి పంపడం ఇదే మొదటిసారి.

దాడులలో అత్యంత శక్తివంతమైన బాంబులను విమానాలు ప్రయోగించినట్టు తెలుస్తున్నది.

కీలకమైన అణ్వస్త్ర దాడుల దళానికి చెందిన ఈ బి-52 విమానాలతో కూడిన రెండు స్క్వాడ్రన్లు గువమ్‌అనే స్థావరం నుండి వైదొలగాయి.

దాడి జరపడానికి వెడుతుండగా ఒక విమానం కూలిపోయింది.

ఇనుపరాయి గని కార్మికుల సంక్షేమ నిధి ఏర్పాటు

బెంగుళూరు, జూన్ 18 (పిటిఐ)

ఇనుపరాయిగని కార్మికుల సంక్షేమ నిధి చట్టంలోని అధికారాలనుపురస్కరించుకొని ఈ నిధిద్వారా సమకూరిన ధనంతో ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలలోని ఇనుపరాయి గని కార్మికుల సంక్షేమానికై ఒక నిధిని ఏర్పాటు చేసినట్టు తెలుస్తున్నది.

సహాయనిధికి - ప్యాలస్‌టాకీస్‌లో

కాంతారావు, జగ్గయ్య, రాజసులోచన, దేవిక మున్నగువారు నటించిన

శ్రీ విజయ గోపాలవారి చిల్లి తమ్ముడు

ఆదివారము ప్రొద్దున 8-30 గంటలకు

(R-3328)

వివాహాది శుభకార్యాలకు

చీరలు

తాన్ చోయిస్ * బనారస్ * శాంతినికేతన్ * రాసిప్రింట్ *

పాతనమూనా టై అండ్ డై చీరలకు

మా వద్దకు విచ్చేయండి :

సంగారెడ్డి సిల్క్ ఎంపోరియం

ప్రొప్రయిటర్లు :

సంస్థాన్

గద్వాల్ హ్యాండ్‌లూమ్ సెంటర్

అబిడ్ రోడ్, ఫోన్: 42058-43918 హైదరాబాద్

ప్రాగ

మిమ్మలను ఆహ్వానించుచున్నారు



ప్రాగ మీ మిత్రులను ఆహ్వానించుచున్నారు. మీ సమీపంలో ఈ 8-8-8/3వ, కావడిగుడా రోడ్ సికింద్రాబాద్ నందు ఆదివారం నాడు 20వ, జూన్ 1965న ఉదయం 8.15 గంటల నుండి 10 గంటల వరకు మరియు సాయం 4.30 గంటలకు నుండి 4.30 గంటల వరకు దర్శించి మీ ప్రాగ వారి కచ్చితమైన కొరమట్టు ఎట్లు నిర్మింపబడుచున్నవో మీకేవర్చి స్వయంగా చూడండి.



LPE-Aiyar G. 3

ఫిలిం పరిశ్రమపై ఒకేరకమైన పన్ను

దేశవ్యాప్తంగా విధించాలని

సంతోష్‌సింగ్ జైన్ విజ్ఞప్తి

రాయపూర్, జూన్ 18 (పి.టి.ఐ)

దేశవ్యాప్తంగా చలనచిత్ర పరిశ్రమలపై, ఒకే విధమైన పన్ను విధించవలసిందని సెంట్రల్ సర్క్యూట్ సినీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సంతోష్ సింగ్ జైన్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు

నిన్న ఇక్కడ జరిగిన మహాసభలో శ్రీ జైన్ ప్రసంగిస్తూ చలనచిత్ర పరిశ్రమపై ఒకే విధమైన పన్ను విధించడంవల్ల ఇటు పరిశ్రమకు అటు ప్రభుత్వానికి లాభంచేకూరగలదన్నారు. మహాసభకు 500మందికిపైగా ప్రతినిధులు హాజరైనారు, వీరు మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రల (విదర్భ ఖాందేష్ ప్రాంతాలు) లలోని ఫిలిం డిస్ట్రిబ్యూటర్లు, సినిథియేటర్ల యజమానులు. మహాసభను మధ్యప్రదేశ్ న్యాయశాఖామంత్రి కుర్షిద్ అహ్మద్ ప్రారంభించారు. సభకు హాజరైన ప్రముఖులలో ఫిలింఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ రోషన్‌లాల్ మల్హోత్రా కలరు.

టోక్యోలో దక్షిణ కొరియన ప్రదర్శన

టోక్యో, జూన్ 18 (రాయిటర్)

జపాన్-దక్షిణకొరియాల మధ్య కొత్తగా జరగనున్న ఒప్పందం ప్రకారం తమను కూడా మిగతా జపాన్ పౌరులవలెనే చూడాలనికోరుతూ జపాన్‌లోని దక్షిణ కొరియన్లు మూడువేల మంది నిన్న టోక్యోలో ప్రదర్శనలు జరిపారు.

ట్రాఫిక్‌కు అంతరాయ కలిగిస్తూ వీధులలో "సర్పనృత్యం"చేసిన ముగురు దక్షిణ కొరియన్ విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసారు.

టికెట్ సమస్యను జనరల్ అసెంబ్లీ చర్చించాలని విజ్ఞప్తి

సమితి కార్యదర్శికి ఫిలిప్పైన్స్ ప్రతినిధి లేఖ

ఐక్యరాజ్యసమితి, జూన్ 18 (రాయిటర్)

వచ్చే సెప్టెంబర్ నెలలో జరగనున్న సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం చర్చనీయాంశాలలో టికెట్ సమస్యను కూడా చేర్చాలని ఫిలిప్పైన్స్ ఎల్ సాల్వడార్ నికారాగువా దేశాలు విజ్ఞప్తిచేసాయి

ఫిలిప్పైన్స్ ముఖ్య ప్రతినిధి సాల్వడార్ పి లోపెజ్ సమితి కార్యదర్శికి వ్రాసిన లేఖలో పై విషయాన్ని పేర్కొన్నారు.